సూర్య
18వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
సోమవారం 27 జనవరి 2025 : పేజీలు 8





# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- అబ్బురపరిచిన అగ్నిమాపక విన్యాసాలు
- కలెక్టరేట్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఆదివారం భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ జెండా ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ప్రత్యేక వాహనంపై వెళ్లి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు ప్రదర్శించారు. జాగిలాల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. వివిధ ప్రభుత్వ శాఖ వారు ప్రదర్శించిన శకటాలు అధికారులను ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. జిల్లాలోని సీనియర్ సిటిజన్లను కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్లు ఘనంగా సత్కరించారు. సాంస్కృతి కార్యక్రమాలు విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధశాఖల ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను పరిశీలించారు, అనంతరం జాతీయగీతం ఆలాపనతో వేడుకలు ముగిశాయి.

మిగతా 2లో



# అన్నమయ్య కథలు (పార్ట్-2)



# అక్రమ పునాదులపై అన్నమయ్య



- -తాము భూమి ఇస్తున్నామని చెప్పి ప్రభుత్వానికి మస్కా
- -ప్రభుత్వం భూమి కేటాయించిందని చెప్పి టీటీడీకి మస్కా,
- -బయటపడుతున్న వింత లీలలు,,,

అన్నమయ్య జిల్లా రాజంపేట శివార్లలోని బోయినపల్లిలో హైదరాబాద్ – చెన్నై హైవే పఒక్కన అంతెత్తున ఏర్పాటు చేసిన అన్నమయ్య విగ్రహం పునాదులు అక్రమాల పుట్టలోంచి పుట్టుకొచ్చాయి. అన్నమాచార్యుని వారసునిలెక్క వ్యవహరిస్తున్న రెవెన్యూ రిటైర్డ్ ఉద్యోగి ఈ పుట్ట ఏర్పాటు చేస్తే ఏపీఐఐసీ, టీటీడీ, రెవెన్యూ యంత్రాంగంలోని అవినీతి అనకొండలు వచ్చి చేరాయి. ఆ రిటైర్డ్ ఉద్యోగికి అప్పటి ముఖ్యమంత్రి, టీటీడీ ఛైర్మన్ అండదండలు ఉండటంతో ఆయన భారమంతా అనకొండ అధికారులపై వేసి అన్నమాచార్యుల వారికి అతి పెద్ద విగ్రహం పెట్టేశారు. ఆ తర్వాత ఎవరు కూడా ఆ పుట్టలోపాలు చూడకుండా పుట్టలో పాలు పోయడం వరకే పరిమితమయ్యారు. అయితే మా ఊర్లో ఉండాల్సిన అన్నమయ్యను ఎలా రోడ్డులోకి తీసుకురాగలిగారు అనేప్రశ్న తాళ్లపాక గ్రామస్థుల మదిలో నిలిచిపోయింది. ఎవరినడిగినా వాళ్ల హవా అలా సాగిందని చెప్పేవాళ్లేగానీ ఎలా సాగించారని చెప్పేవాళ్లు లేరు. అయితే అన్నింటికీ సమాధానం చెప్పాల్సిన బాధ్యతను గుర్తెరిగిన కాలం ఇంత కాలానికి కళ్లు తెరిచి గుట్టు రట్టు చేసింది.

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

**కలెక్టర్ పేరిట ప్రొసీడింగ్స్ పుట్టిచ్చారు**

అన్నమయ్య 600వ జయంతి సందర్భంగా తాళ్లపాకలో ఆయనకు 108 అడుగుల విగ్రహం పెట్టాలని అప్పటి టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి భావించారు. అప్పటికే తాళ్లపాక, మన్నూరు రెవెన్యూ

మిగతా 2లో

**మరో వాదన ఏంటంటే...**

ఏపీఐఐసీ బాగోతం అంతా తెలుసుకున్న అప్పటి టీటీడీ ఛైర్మన్ దాని వెనుక దాగున్న రిటైర్డ్ ఉద్యోగితో మాట్లాడారు. హైవేపక్కన విగ్రహం పెడదామంటే ఆ ప్లాట్లను ఏపీఐఐసీ తనకు ఇచ్చిందని ఆయన మొండికేశారు. పంచాయతీ అప్పటి సీఎం వద్దకు చేరింది. విగ్రహానికి సరిపడా స్థలం ఇచ్చేందుకు ఆ రిటైర్డ్ ఉద్యోగి ఒప్పుకునేలా, మిగతా దాంట్లో ప్రభుత్వం వేలు పెట్టకుండా ఉండేలా ఆయన వ్యవహారాన్ని సెటిల్ చేశారు. దీంతో ఆ రిటైర్డ్ ఉద్యోగి, కడప ఏపీఐఐసీ అధికారులు, టీటీడీ, ప్రభుత్వం కలిసికట్టుగా విగ్రహ ఏర్పాటు, ప్రారంభోత్సవ కార్యక్రమాలను అత్యంత ఆర్భాటంగా నిర్వహించారు. అందరూ కలిసి తాళ్లపాకకు, అన్నమయ్యకు దూరం పెంచారు. అన్నమయ్యకు తాళ్లపాకను దూరం చేశారు.

# కన్నుల పండువగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కడప, మేజర్ న్యూస్ :** స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండులో ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, జేసి అదితి సింగ్, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం 9.00గం.లకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండా పతాకావిష్కరణ గావించి రాష్ట్రీయ సెల్యూట్ చేశారు. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ తో కలిసి మైదానంలో పెరేడ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వివిధ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టి అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ డా. శ్రీధర్ చెరుకూరి గారు ప్రజలకు సందేశమిచ్చారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా.. కార్యక్రమానికి హాజరైన గౌరవ అతిథులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, జిల్లా ప్రజలను ఎంతో ఉత్సాహభరితంగా ఆకట్టుకున్న డాగ్ షో.. కార్యక్రమం ఉత్సవాలకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోలీసు శాఖలోని క్లూస్ టీమ్ లో ఆత్యంత కీలక పాత్ర పోషించే డాగ్స్.. జిల్లాకు సేవలందించడం జిల్లా రక్షణ

మిగతా 2లో



# కబ్జాకు గురైన దళితుల భూములను పరిరక్షిస్తాం

- -మాదిగల అభివృద్ధే ఏపీ ఎమ్మార్పీఎస్ ధ్యేయం
- -ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బోనమల ఖాదర్ వల్లి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** కబ్జాకు గురైన దళితుల భూముల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేసి వారికి దక్కేలా చేస్తామని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బోనమల ఖాదర్ వల్లి అన్నారు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన ఖాదర్ వల్లి ఆదివారం తొలిసారిగా అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ ఆధ్వర్యంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చుతూ డప్పు వాయిద్యాల మధ్య గజమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మదనపల్లి రోడ్డులోని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యాలయంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బోనమల ఖాదర్ వల్లి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ లు కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం అంటూ పెద్ద ఎత్తున నినాదించారు. అనంతరం అక్కడ ఆత్మీయ సన్మాన సభ ను ఏర్పాటు చేసి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బోనమల ఖాదర్ వల్లిని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు

మిగతా 2లో

# మదనపల్లె సమగ్రాభివృద్ధే ఎజెండా

- పిపిపి పద్ధతిలోనే మదనపల్లె మెడికల్ కళాశాల నిర్వహణ
- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి మెడికల్ కళాశాలను పిపిపి (పబ్లిక్ ప్రైవేట్ పాట్నర్షిప్) పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాష స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం అరాచకంతప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో పదేళ్లపాటు ఉన్న వైసీపీ ఎమ్మెల్యేలు వ్యవస్థలను నిర్వీర్యం చేస్తే తెలుగుదేశం పార్టీ వచ్చిన ఆరు నెలల కాలంలోనే ప్రతి వ్యవస్థను గాడిలో పెడుతూ అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మంజూరు చేసిన మెడికల్ కాలేజీ కేవలం వారి నాయకులు దోచుకోవడానికి పరిమితమైంది తప్ప నాణ్యమైన పనులు జరగలేదన్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీలించినప్పుడు నాసిరికమైన మెటీరియల్ తరలించి లోపభూయిష్టంగా పనులు చేస్తుండడం స్పష్టంగా కనపడిందన్నారు.జరిగిన పనులకు రూ.170 కోట్లు దండుకున్నారని,కానీ అక్కడ కనీసం రూ.50 కోట్ల పనులు కూడా జరగలేదని,ఆ పనులు కూడా చాలా

మిగతా 2లో



## ఆదిత్య కళాశాలలో ఆకట్టుకున్న గణతంత్ర దినోత్సవ వేడుకలు




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా రిపబ్లిక్ డే ఉత్సవాలు నిర్వహించారు.ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ రకాల సాంప్రదాయ నృత్యాలు మరియు ఆటపాటలతో వివిధ ప్రసంగాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఆర్.రామ్మోహన్ రెడ్డి జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు.వివిధ రకాల క్రీడా కార్యక్రమాల్లో పాల్గొన్న మరియు గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి ప్రసంగిస్తూ నాడు బ్రిటిష్ వారు మన భారతదేశాన్ని 200 సంవత్సరాలు పాలించారని మనకు నాడు స్వాతంత్ర హక్కు ఉండేది కాదని ఎందరో స్వాతంత్ర సమరయోధులు ఈ పోరాటంలో తమ ప్రాణాలను సైతం పోగొట్టుకొని మనకోసం స్వాతంత్రాన్ని తీసుకొచ్చారని వారిని వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఈ రిపబ్లిక్ డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటామని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సతీష్ బాబు మరియు వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు,విద్యార్థి గణం ఈ కార్యక్రమంలో పాల్గొని జండా వందనం చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## పీలేరు సబ్ రిజిస్టర్ కార్యాలయానికి హాజరుకాని శివకుమారి

**పీలేరు మేజర్ న్యూస్:** ఆదివారం దేశవ్యాప్తంగా జరిగిన రిపబ్లిక్ దినోత్సవం లో భాగంగా పీలేరు లని ప్రతి ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలోనూ విద్యాసంస్థలలోనూ అధికారులు , ప్రిన్సిపాల్ , ప్రధానోపాధ్యాయులు వారు బయట గ్రామాలలో ఉన్నప్పటికీ ని తెల్లవారుజామునే పీలేరులోని తమ కార్యాలయాలకు హాజరై జాతీయ జెండాను ఎగురవేసి జెండా ప్రాముఖ్యతను గురించి వివరించారు. అయితే పీలేరు సబ్ రిజిస్టర్ శివకుమారి మాత్రం తన కార్యాలయానికి రాలేదు. క్రింది స్థాయి ఉద్యోగి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ విషయంగా జిల్లా రిజిస్టర్ అధికారి ఆమెపై చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## నాటి ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే నేటి రిపబ్లిక్ దినోత్సవం: తహసీల్దార్ భీమేశ్వరరావు




**పీలేరు మేజర్ న్యూస్:** బ్రిటిష్ పాలకుల కబంధహస్తాల నుండి మన దేశాన్ని స్వతంత్ర దేశంగా చేసుకొనుటకు ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే నేటి రిపబ్లిక్ దినోత్సవం అని పీలేరు తాసిల్దార్ భీమేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన తన కార్యాలయ ఆవరణంలో జాతీయ జెండాను ఎగురవేశారు. కోర్టు ఆవరణంలో 11వ అదనపు జిల్లా జడ్జి మహేష్, ఎంపీడీవో కార్యాలయంలో శివశంకర్, హంద్రీనీవా కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ ఎస్ రమా, పంచాయతీ కార్యాలయంలో గురు మోహన్, ఆర్టీసీ డిపోలో డిఎం బండ్ల కుమార్, సిఐ కార్యాలయంలో యుగంధర్, అటవీ శాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ కార్యాలయంలో గురు ప్రభాకర్, విద్యుత్ శాఖ కార్యాలయంలో చంద్రశేఖర్ రెడ్డి, జాతీయ జెండాను ఎగురవేశారు.

## విశ్వం కళాశాలలో అంబరాన్నంటిన గణతంత్ర దినోత్సవ వేడుకలు




కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి.రమణా రెడ్డి జాతీయ జండాను ఆవిష్కరించారు. తరువాత ఆయన మాట్లాడుతూ భారతదేశం యొక్క సాంస్కృతిక వైవిధ్యాన్ని,సమాజ సేవకు కట్టుబడి ఉండాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఆయన దేశభక్తి మరియు జాతీయత కంటే ఎక్కువగా దేశాన్ని దృఢంగా పునరుత్థానించడానికి విద్య,సాంకేతికత మరియు ఆత్మనిర్భరత వంటి అంశాలపై కూడా స్పష్టమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్ మరియు జ్ఞాపికతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,డీన్స్,హెచ్.ఓడీలు,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**(మొదటి పేజీ తరువాయి)**శాఖకే గర్వకారంగా చెప్పవచ్చు. స్వాతంత్ర్య సమరయోధులు...చెన్నూరు మండలానికి చెందిన కీర్తిశేషులు పెదబల్లి బాల ఎల్లారెడ్డిగారి కోడలు అరుణాదేవి,చెన్నూరు మండలానికి చెందిన కీరిశేషులు బుద్ధా రెడ్డిశేషన్నగారి కోడలు రమాదేవి, ఊటు కూరు గ్రామం సికేదిన్నె మండలానికి చెందిన కీర్తిశేషులు వేలుపుల సుబ్బయ్యగారి సతీమణి వి. నారాయణమ్మ, పులివెందుల మండలానికి చెందిన కీర్తిశేషులు అస్వర్థ రెడ్డి గారి కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి, ముసలురెడ్డిపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు సింగం శివారెడ్డి గారి కుమారుడు సింగం జగన్మోహన్ రెడ్డి, కొత్తపల్లి గ్రామం సింహాద్రిపురం మండలానికి చెందిన కీర్తిశేషులు బాలి రెడ్డి కుమారుడు శివశంకర్, కడప మండలానికి చెందిన కీర్తిశేషులు ఎల్ సంజీవరెడ్డి గారి కూతురు ఎల్ ప్రభావతమ్మ, లింగాల మండలానికి చెందిన కీర్తిశేషులు పిల్లా వెంకటరామిరెడ్డి కోడలు కమలమ్మ, కడప మండలానికి చెందిన కీర్తిశేషులు వల్లపు వెంకటసుబ్బయ్య గారి కుమారుడు రఘురామి మూర్తి, చిలమకూరు ఎర్రగుంట్ల మండలానికి చెందిన కీర్తిశేషులు పకీరప్ప కుమారుడు శరత్ బాబులను ఘనంగా సత్కరించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**(మొదటి పేజీ తరువాయి)అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:**
కలికిరి సైనిక్ స్కూల్ పాఠశాల విద్యార్థులు వికసిత్ భారత్ – వికసిత ఆంధ్ర 2047 ధైర్య సాహసాల ప్రదర్శన దేశభక్తిని ప్రేరేపించి అందరిని ఆకట్టు కున్నారు. అనుకోకుండా ఎప్పుడైనా అగ్ని ప్రమాదాలకు గురి అయినపుడు వాటిని ఆర్పేందుకు అబ్బురపరిచే విధంగా అగ్నిమాపక శాఖ వారు చూపిన అగ్నిమాపక శాఖ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. రాయచోటి గిరిజన గురుకుల పాఠశాలకు ప్రథమ బహుమతి, సుండుపల్లి కేజీబీవీ పాఠశాలకు ద్వితీయ బహుమతి, మదనపల్లి జవహర్ నవోదయ విద్యాలయ వారికి తృతీయ బహుమతి, కలికిరి సైనిక్ స్కూల్ పాఠశాలకు ప్రత్యేక బహుమతి కలెక్టర్ శ్రీధర్ చామకూరి అందజేశారు.

**కలెక్టరేట్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా...**76వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం ఉదయం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పతాకావిష్కరణ చేసి, జాతీయ జెండాకు వందనం గావించి తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అంతకుముందుగా కలెక్టరేట్ ప్రవేశ ద్వారం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు ఎనలేని త్యాగాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, కలెక్టరేట్ ఏవో నాగభూషణం, కోఆర్డినేషన్ సెక్షన్ నరసింహ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలక్టరేట్ సూపరింటెండెంట్లు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.

## కబ్జాకు గురైన దళితుల భూములను పరిరక్షిస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బోనమల ఖాదర్ వల్లి విలేకరులతో మాట్లాడుతూ మాదిగలను విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ముందుంచడమే లక్ష్యంగా ఏపీ ఎమ్మార్పీఎస్ కృషి చేస్తుందన్నారు. మాదిగలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే విద్యే ప్రధాన ఆయుధమన్నారు. మాదిగల హక్కులు, వాటా కోసం పోరాడడంతోపాటు భవిష్యత్ తరాలు అన్ని రంగాల్లో ముందుండేలా చూడాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. అట్టడుగు స్థాయిలో ఉన్న అణగారిన వర్గాలకు చెందిన మాదిగ, ఇతర ఉప కులాల అభివృద్ధికి, సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్, జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు, జిల్లా యూత్ అధ్యక్షులు పెద్దపల్లి అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లె సమగ్రాభివృద్దే ఎజెండా

**(మొదటి పేజీ తరువాయి)**అధ్వానంగా ఉన్నాయన్నారు.మదనపల్లి ప్రభుత్వాసుపత్రిపై నిర్మించిన తాత్కాలిక భవనాలు నెలల కాలంలోనే అధ్వానస్థితికి చేరుకున్నాయని,పైకప్పు వేసిన పిఓపి ఊడిపోయి వర్షానికి పూర్తిగా భవనాలన్నీ ఉరుస్తున్నాయన్నారు.వైసిపి పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగకపోగా ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టారని విమర్శించారు. ఈ సమావేశంలో టౌన్ బ్యాంక్ ఛైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,ఆర్.జె.వెంకటేష్ఎస్.ఎ.మస్తాన్, నాగార్జున బాబు,కలకడ వేణుగోపాల్,నాగూర్ వలి,ముసలికుంట నాగయ్య, బాలు స్వామి,నవీన్ చౌదరి,బెల్లె రెడ్డి ప్రసాద్,బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకట రమణా రెడ్డి,జేసిబి మధు,జెసీబీ వేణు,కత్తి లక్ష్మన్న, చెంద్రాయుడు,బీదం గురునాథ్ యాదవ్,పెంచుపాడు స్వామి,జీవి నాయుడు,బాలమాలి శేఖర్, హెూటల్ శంకర,జారి అంజి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పునాదులపై అన్నమయ్య

**(మొదటి పేజీ తరువాయి)**గ్రామాల్లో భూముల వివరాలన్నీ గుప్పెట్లో పెట్టుకుని ఏ రకంగా వీటిని కొట్టేయాలని చూస్తున్న ఆ రిటైర్డ్ ఉద్యోగికి ఇది కూడా ఓ మంచి అవకాశం అనిపించింది. భూముల రేట్లు అమాంతం పెరిగిపోతాయని, ఆ విగ్రహం మాటున మిగిలిన భూములు సులువుగా కొట్టేయొచ్చని భావించాడు. తన అక్రమాలను సక్రమం చేసుకోవడానికి మరో బలమైన ఆధారం దొరుకుతుందనుకున్నాడు. అప్పటికే ఏపీఐఐసీ పేరు చెప్పి కబ్జా చేయడానికి తాను వేసుకున్న స్కెచ్ ను కొంచెం మార్చాడు. బోయినపల్లి వద్ద హైవేలో తాళ్లపాక ఆర్చి పక్కన ఏపీఐఐసీ స్థలం ఖాళీగా ఉందని, అదైతే అన్నమయ్య విగ్రహం ఏర్పాటు చేయడానికి చాలా అద్భుతంగా ఉంటుందని టీటీడీ దృష్టిలో పడేలా చేశారు. ఛైర్మన్ కూడా ఈ ప్రాంత వాసి కావడంతో ఊర్లో పెట్టడం కన్నా రోడ్డు పక్కన పెడితేనే గుర్తింపు వస్తుందని భావించారు. ఈ పరిస్థితుల్లో నిబంధనల(రూల్ పొజీషన్) ప్రకారం ఆ స్థలాన్ని ఏపీఐఐసీ నుంచి ప్రభుత్వం వెనక్కు తీసుకుని టీటీడీకి కేటాయించాల్సి వచ్చింది. అయితే ఆ స్థలం ఏపీఐఐసీది కాదు కాబట్టి సమస్య తలెత్తింది. ఈ విషయం కలెక్టరు దృష్టికి పోతే మొదటికే మోసం వస్తుంది కాబట్టి కింది స్థాయి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై కలెక్టర్ పేరిట ఉత్తర్వులు పుట్టించాడు. అందులో స్థలం మన్నూరు గ్రామానిదని రాస్తే న్యాయపరమైన సమస్యలు తలెత్తుతాయి కాబట్టి తాళ్లపాక అని రాశారు వడ్డించేవాడు మనవాడైతే ఆఖరు బంతిలో మూలాన కూర్చున్నా ఇబ్బంది లేదన్న చందాన పని జరిగిపోయింది. అన్నమాచార్యులవారు అక్రమ పునాదులపైకెక్కి నిల్చోవాల్సి వచ్చింది.

### ఉత్తర్వులు అంటే ఉత్తరాలు రాసినంత సులభం

తాళ్లపాక, అన్నమాచార్యుని విషయంలో చేసిన ఈ తప్పిదం కళ్లు మూసుకుని చేసినది కాదని, కళ్లు నెత్తికెక్కి చేసినదేనని 2007 నవంబర్ 15వ తేదీ వేసి ఈ1/1102/2007 నెంబరుతో పుట్టించిన కలెక్టర్ ప్రొసీడింగ్స్ (ఉత్తర్వులు) చూస్తే అర్థమైపోతుంది. దాని ప్రకారం రాజంపేట తహసీల్దారు తాళ్లపాక గ్రామంలోని 53, 54 సర్వే నెంబర్లలోని 5.35 ఎకరాల ఏపీఐఐసీ భూమిని స్వాధీనం చేసుకుని అన్నమాచార్య విగ్రహ ప్రతిష్టాపన కోసం టీటీడీ ఈఓకు అప్పగించాలి. ఆ స్థలానికి బదులుగా అదే గ్రామంలోని 47/2 సర్వే నెంబరులోని 2.35 ఎకరాల ప్రభుత్వ భూమిని ఏపీఐఐసీ వాళ్లకు అప్పగించాలి. పైపైన చూస్తే జరిగింది అదే కదా అనిపించవచ్చు కానీ దీన్ని తరచి చూసేకొద్దీ అక్రమాలు కనిపిస్తున్నాయి.

– కలెక్టర్ ప్రొసీడింగ్సులో ఉన్న తేదీ 2007 నవంబర్ నాటికి తాళ్లపాక, మన్నూరు రెవెన్యూ గ్రామాల పరిధిలో ఎక్కడా ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ ఎస్టేట్లుగానీ, ఏపీఐఐసీ స్థలాలుగానీ లేవు. ఆర్ఎస్ఆర్, రిజిస్టర్డ్ డాక్యుమెంట్ల ప్రకారం 53, 54వ సర్వే నెంబర్లో ఉన్నది ప్రైవేటు వ్యక్తుల భూమి.

– 53, 54 సర్వే నెంబర్లలోని 5.35 ఎకరాలుగానీ, 47/2 లోని 2.35 ఎకరాలుగానీ ఉండేది తాళ్లపాక రెవెన్యూ గ్రామంలో కాదు, అవి ఉండేది మన్నూరు రెవెన్యూ గ్రామంలో.

– కలెక్టర్ పేరిట ఉన్న ఉత్తర్వుల్లో ఎమ్మార్వో రెఫరెన్స్ లెటర్ నెంబర్ సి/553/2007 తేదీ అక్టోబర్ 11, 2007. ఆర్డీవో రెఫరెన్స్ లెటర్ నెంబర్ బి/444/2004 తేదీ అక్టోబర్ 11, 2007. ఆర్డీవో రెఫరెన్స్ లెటర్ నెంబర్లో 2007 అని ఉండాల్సిన చోట 2004 అని రాశారు. తేదీ మాత్రం ఒకటే విధంగా వేశారు. దీనిని క్లారిటీ లేనప్పుడు కన్ఫ్యూజ్ చేయాలనే ఎత్తుగడగా భావించవచ్చు. ఉత్తరాలు రాసినంత సులువుగా ఉత్తర్వులు పుట్టించడం వల్లే అవి ఇలా తప్పుల తడకగా ఉన్నాయి.

## ప్రకటన

**అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం ముడుంపాడు గ్రామం కందల వారి పల్లె పల్లిలో వెలసిన శ్రీనాగారపమ్మ దేవాలయంను దేవా దాయచట్టం 30/87ప్రకారం రిజిస్ట్రే షన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7రోజుల లోపు రాయచోటిలోని అన్నమయ్య జిల్లా దేవాదాయ అధికారి గారికి తెలియజేయగలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ సి శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.**

# భారత స్వాతంత్ర్య ఫలాలు దేశపౌరులందరూ అనుభవించాలి



– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.జాతీయ జెండాను ఎగురవేసి,జెండా వందనం చేసి,జాతీయ గీతం ఆలపించారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని,యావత్ ప్రపంచానికి ప్రజాస్వామ్య విలువలను అందించడంలో మన దేశం అగ్రగామిగా నిలిచిందని,అలాంటి ప్రజాస్వామ్య గణతంత్ర దినోత్సవం జరుపుకునేందుకు మనందరం ఎంతో గర్వకారణంగా భావించాలన్నారు.1947 ఆగస్టు 15వ తేదీన మన దేశానికి స్వతంత్రం వచ్చిందని,తర్వాత భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు 1950 జనవరి 26వ తేదీ నుంచి మనకు సంపూర్ణ స్వాతంత్రం సిద్ధించిందని,అప్పటినుంచి మనం గణతంత్ర దినోత్సవం వేడుకలను ప్రతి ఏటా ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. భారత రాజ్యాంగం పునాదిపైనే మన దేశం ప్రజాస్వామిక విలువలను రూపొందించుకుంటుందని,శాస్త్రీయ అవగాహన,లౌకికత్వం,జీవించే హక్కు,భావ ప్రకటన స్వేచ్ఛ ఇవన్నీ ప్రజాస్వామిక విలువలు మనందరికీ భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించాయని తెలిపారు. అత్యున్నతమైనటువంటి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం స్థానిక ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్వీట్స్ పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా మాజీ ఉపాధ్యక్షురాలు మీనాకుమారి,రాష్ట్ర మైనారిటీ మాజీ ఉపాధ్యక్షులు ఎస్.కే.బాషా, నిమ్మనపల్లి మండల మాజీ అధ్యక్షులు ముబారక్ ఖాన్,సోము (బాబు),సోషల్ మీడియా కన్వీనర్ ఎస్ఎం.రఫీ,ఈశ్వరమ్మ,మహబూబ్ పీర్,శరత్ కుమార్ రెడ్డి,మహమ్మద్,రవీంద్ర, నాగరాజ, బయ్యారెడ్డి, షామీర్, ఖాసీం,సోను,సుహైల్ వెంకటరమణ,దిలీప్,రాజు,గుల్షన్,ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగధనుల కృషి,ఫలితమే నేటి గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఎస్సై భక్తవత్సలం

**సంబేపల్లి, మేజర్‌న్యూస్ :** ఎందరో త్యాగధనుల కృషి,ఫలితమే నేడు గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటు ఉన్నామని సంబేపల్లి మండల ఎస్సై భక్త వత్సలం పేర్కొన్నారు. మండల ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ నందు సిబ్బంది తో కలిసి జాతీయ జెండాను ఎగురేసి త్రివర్ణ పతాకానికీ గౌరవ వందనం చేశారు, ఈ సందర్భంగా ఎస్సై భక్తవత్సలం మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డా.బి.అర్. అంబేద్కర్ అని,రాజ్యాంగ స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలను సామాజిక, ఆర్థిక పరంగా చైతన్య వంతులను చేయడానికి అంబేద్కర్ రాజ్యాంగాన్ని భారత దేశానికే కాకుండా ప్రపంచ దేశాలకు చాటి చెప్పారన్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. సంబేపల్లి ప్రాథమిక పాఠశాల నందు ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు : సంబేపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల నందు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల విద్యాశాఖ అధికారులు బి రమాదేవి, శ్రీనివాసులు, స్కూల్ కమిటీ చైర్మన్ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పిల్లలకు దేశ నాయకుల వేషధారణలతో



సందడి చేసి ఆటపాటలతో అలరించారు అనంతరం ఆటలపోటీలలోగెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వర్ నాయక్ ఉపాధ్యాయురాలుజయమ్మ ఐఆర్ టి స్టాఫ్ ఎమ్మార్సీ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ రిపబ్లిక్ డే దినోత్సవం



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరుపట్టణంలోనితహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మెహబూబ్ చాంద్ ఆధ్వర్యంలో ఘనంగా రిపబ్లిక్ దేని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణతంత్ర గణతంత్ర దినోత్సవం కోసం ఎంతోమంది పోరాటాలు చేసి ప్రజలకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించిన దేశ నేతలు స్మరించాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బందికి అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అటవీ శాఖ ఆధ్వర్యంలో: రైల్వే కోడూరు పట్టణంలోని అటవీశాఖ సబ్ డి ఎఫ్ ఓ సుబ్బురాజ్ ఆధ్వర్యంలో 76వ రిపబ్లిక్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి సంబంధిత అటవీశాఖ సిబ్బందికి స్వీట్స్ ను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కోడూరు రేంజర్ పి ఏ శ్యాంసుందర్, బాలిపల్లి రేంజర్ ప్రభాకర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.రైల్వే కోడూరు మండలం లోని అనంత రాజుపేట సచివాలయం 2నందు 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా జడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ సమక్షములో మువ్వల జెండా పతాకాన్ని టిడిపి నాయకులు పందేటి వెంకట్రామరాజు, ముప్పాల రాజశేఖర్ రాజు చేతులమీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి అంగన్వాడి సిబ్బంది, గ్రామ ప్రజలు పందేటి గోపాల్ రాజు, వెంకటేష్ రాజు,ముప్పాల శంకరరాజు,సంగరాజు సుబ్బరాజు ,వెంకట్రామరాజు,దశరథ రాజు, సుబ్బరామరాజు, గిరిజన నాయకులు చంద్ర



తదితరులు పాల్గొన్నారు.ఎంపీడీవో కార్యాలయంలో: రైల్వే కోడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# ఎస్కే స్పోర్ట్స్ అకాడమీ కరాటే పిల్లలతో కలసి జెండా ఆవిష్కరించిన యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా కుటమి నాయుకుతో మరియు ఎస్కే స్పోర్ట్స్ అకాడమీ కరాటే పిల్లలతో కలసి జెండా ఆవిష్కరించిన యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ,76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోడూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు, జాతీయ పతాకాన్ని ఎగురవేసి, వందన సమర్పణ చేసిన లికడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడుముక్కాసాయి వికాస్ రెడ్డి . రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ముక్క సాయి వికాస్ రెడ్డి అనంతరం ఎస్కే స్పోర్ట్స్ అకాడమీలో



కరాటే శిక్షణ పొందుతున్న పిల్లలతో కలిసి జెండా ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎన్డిఏ కుటమి నాయు కులు,కారాటీ పిల్లలు పాల్గొన్నారు.

# అనంతరాజుపేటలో వైసీపీ నుంచి టీడీపీలోకి 50 కుటుంబాల చేరిక



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం అనంత రాజంపేటపంచాయతీ వడ్డిపల్లికి చెందిన 50 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలో చేరిక,తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి.రైల్వే కోడూరు మండలం అనంతరాజంపేట పంచాయతీ వడ్డిపల్లి గ్రామానికి చెందిన యమల శివశంకర్, శ్రీను, మణి తో పాటు 50 కుటుంబాలు ఆకేపాటి సుకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వేకోడూరునియోజకవర్గంతెలుగుదేశంపార్టీఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి సమక్షంలో వైసిపి నుండి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు, ముక్కా సాయి వికాస్ రెడ్డి పార్టీ కండువాకప్పితెలుగుదేశంపార్టీలోకిఆహ్వానించారు.ఈసందర్భంగా ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# నాగఫణి శర్మకు పద్మశ్రీ రావడం పట్ల హర్షం

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** ప్రముఖ శతావధాని డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించడం పట్ల తెలుగు భాషా సంరక్షణ సమితి జిల్లా సహాయ కార్యదర్శి గంగనపల్లి వెంకటరమణ, మండల శాఖ అధ్యక్షులు బొట్టా రామచంద్రయ్య నాయుడు, ఉపాధ్యక్షులు బి.వి.నారాయణ రాజు, యూపీ రాయుడులు ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 76వ గణతంత్ర దినోత్సవ వేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళా రంగం విభాగంలో మాడుగుల నాగఫణి శర్మకు పద్మశ్రీ వరించడం తెలుగు భాషకు, అవధానానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పురస్కారమని వారు పేర్కొన్నారు.

తంగిరాల వెంకట సుబ్బారావు మృతి పట్ల సంతాపం... కర్ణాటక రాష్ట్రంలో తెలుగు భాషా పరిరక్షణకు విశేషంగా కృషి చేసిన బెంగళూరు విశ్వవిద్యాలయ తెలుగు అధ్యయన శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావు మృతి పట్ల వారు తమ సంతాపాన్ని తెలియజేశారు. విశ్వవిద్యాలయంలో ప్రత్యేకంగా తెలుగు శాఖను ప్రారంభించి నిరంతరం దాని అభివృద్ధికి కృషి చేసిన తంగిరాల వెంకట సుబ్బారావు మరణం సాహితీ లోకానికి తీరని లోటని వారు పేర్కొన్నారు.

# మడితాడు వీఆర్వో గ్రీష్మకు అవార్డు

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పథకాలను,సేవలను ప్రజలకు అంద చేయడంలో ప్రతిభ కనబరిచిన అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం మడితాడు గ్రామ వీఆర్వో గ్రీష్మ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి,జేసీ ఆదర్శ రాజేంద్రన్,సబ్ కలెక్టర్ వైఖోమ్ నిధియా దేవిల చేతుల ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ పని తీరు కనబరచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్అందచేశారు.వృత్తినిర్వహణలో భాగంగా తనను గుర్తించి ప్రశంసా పత్రాన్ని ఇవ్వడం పట్ల వీఆర్వో గ్రీష్మ సంతోషాన్ని వ్యక్తం చేశారు.వృత్తి నిర్వహణలో మరింత ఉన్నంతంగా పని చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు స్ఫూర్తిని ఇస్తాయని,తనకు ప్రశంసా పత్రాన్ని అందచేసిన జిల్లా కలెక్టర్,జేసీ ,సబ్ కలెక్టర్,సుండుపల్లి మండల తహసీల్దార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .వృత్తి నిర్వహణలో మెరుగైన సేవలు ప్రజలకు అందించడం కోసం మరింత ప్రయత్నిస్తానని ఆమె తెలిపారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణ మండల ప్రాంతాల్లోని అన్ని పాఠశాలలోనూ ప్రభుత్వ కార్యాలయంలోనూ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా నెగరవేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం



పార్టీ జిల్లా లీగల్సెల్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, గీతాంజలి విద్యా సంస్థలు అధినేత, తెలుగుదేశం పార్టీ నాయకులు సంబాబు వెంకటరమణ, మాజీ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ షామీర్ భాష, నాయుడు, దెయ్యాల రమణ, నాగిని నాగేశ్వర్, అమ్మినేని వెంకటయ్య నాయుడు, చల్ల సుధాకర్ , కర్నాటకం చంగల్ రాయుడు, మేక నరసింహులు, ఉద్దండం సుధాకర్, దగ్గుపాటి రవి , పత్తిపాటి రవి, అబ్బి గారి గోపాల్, మనీ, కొండేటి రవికుమార్, మల్లికార్జున రెడ్డి, కృష్ణ చైతన్య , వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రాజంపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేసి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ మరి రవి షేక్ సుమియా లు పాల్గొన్నారు.

**కలికిరిలో**

**కలికిరి మేజర్న్యూస్** : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని పత్తేగడ పంచాయతీ కొండకాడపల్లి సమీపంలో ఉన్న సిఆర్పిఎఫ్, సిఐఎటి– 3 అనుపమ్ శర్మ( రిటైర్డ్.)డి ఐ జి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి,జవాన్లతో సైనిక వందనం స్వీకరించారు. బిఎస్ఎఫ్, ఐటిబిపి, సైనిక్ స్కూల్, జెఎన్టియు కళాశాల, ఎంపిడిఒ, తహశీల్దార్కార్యాలయం, పోలీస్ స్టేషన్లో జెండాను ఎగురావేశారు . అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో జెండాను ఎగురవేసి, జాతీయ జెండాతో విద్యార్థులు కలికిరిలో భారీర్యాలీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు.



# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలంఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా మనం జరుపుకుంటున్న జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, మానవత స్వచ్ఛంద సేవ సంస్థ చిట్వేలి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం చిట్వేలి హరిజనవాడ ప్రాథమిక పాఠశాల నందు, ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు సభ్యులు జానీ ( బుక్ స్టోర్ )మనవరాలి గుర్తుగా విద్యార్థులకు విద్యాసామాగ్రిని, పిల్లలకు వితరణగా ఇవ్వగా, ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీనియర్ నాయకులు బాలు రామానుజుల నాయుడు, పంచాయతీఉప సర్పంచ్ బాలు రెడ్డయ్య, కాకర్ల నాగార్జున నాయుడు, విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేయడం జరిగింది. అనంతరం గణతంత్ర దినోత్సవం యొక్క విశిష్టతను గౌరవ్ డైరెక్టర్ బోర్డ్ సభ్యులు రంగారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుని



ప్రత్యూషవివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముని రావు , కార్యదర్శి సాయిరాం, సభ్యులు జానీ, చంద్ర, సుధీర్ రెడ్డి, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణం త్యాగం చేసిన వీరులందర్నీ స్మరించుకోవడం మన బాధ్యత

పోతు గుంట రమేష్ నాయుడు

**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాజంపేట లోని డిబిఎస్ పల్లి ప్రాథమిక పాఠశాల నందు 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ స్వతంత్రం కోసం పోరాడిన వేరులందరినీ ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవడం మనందరి బాధ్యత అని వారి యొక్క త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ స్వతంత్రమని వారు అన్నారు. మన స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన సమరయోధుల దీక్ష, దక్షతలను స్మరించు కుంటూ... సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిన శుభ తరుణం సందర్భాన, అందరికీ76వగణతంత్రదినోత్సవ శుభాకాంక్షలుఅని అన్నారుఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రారెడ్డి విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో దేశభక్తి గేయాలతో అలరించారు పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది.



# నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ ప్రకటించిన కేంద్రం

– మదనపల్లెలో బాలయ్య ఫ్యాన్స్ అసోసియేషన్ సంబరాలు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల జాబితా ప్రకటించింది. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలలో కళల విభాగంలో ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ ప్రకటించింది. దీంతో అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం,శ్రీకృష్ణ థియేటర్ వద్ద ఆదివారం బాలయ్య బాబు బ్యానరుకు ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు పాలాభిషేకం నిర్వహించి జైబాలయ్య అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగు సినీ రంగంలో వందలాది చిత్రాల్లో విలక్షణమైన నటించి నందమూరి అభిమానుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు. అదేవిధంగా హైదరాబాద్ నగరంలో ఇండో–అమెరికన్ బసవ తారకం ఆసుపత్రి ఏర్పాటు చేసి క్యాన్సర్ బాధితులకు ఆధునాతన వైద్యసేవలు అందిస్తూ పేద ప్రజలకు నిజంగా హీరో అయ్యారని కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో ఆయన మరెన్నో అవార్డులు సొంతం చేసు కోవాలని,ఉన్నత పదవులు




అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,బొమ్మిశెట్టి పురుషోత్తం, శ్రీకృష్ణ థియేటర్ యజమాని మార్పూరి తేజ,ముదిమ్మడుగు రామ్మూర్తి, నాయుడు, సి.బి.ఎన్.రెడ్డి,రాజేష్,కోన భాస్కర్,ప్రభాకర్, హెూటల్ శంకర్,డాన్స్ రెడ్డెన్న,జివి నాయుడు,వేమయ్య,కాశీ శ్రీరామ్,పల్లపు రమేష్, శ్రీరాములు, వెంకటేష్, బాల కృష్ణరెడ్డి,జయచంద్ర,రామసుబ్బు,పూజారి అంజి,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా నవీన్ కుమార్



**రాజంపేట, మేజర్న్యూస్ :** ఉత్తమ అధికారిగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న నవీన్ కుమార్ అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. రిపబ్లిక్ డే పురస్కరించుకొని జరిగిన వేడుకలలో ఆయన ఈ పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సర్వోన్నత అధికారి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం చాలా ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరింత మెరుగ్గా పనిచేసే అధికారుల వద్ద మరింత అవార్డులు అందుకునేందుకు కృషి చేస్తానని, రిపబ్లిక్ డే రోజున తనకు ఈ ప్రశంసా పత్రం అందడం పట్ల చాలా ఆనందంగా ఉందని ఆయన తెలియజేశారు.

## ప్రశంసా పత్రం అందుకున్న గండికోట గుల్జార్ భాష కుమార్తె ఉమ్మే సల్మా



**రాజంపేట మేజర్న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కడపలో నిర్వహించిన పెరేడ్ లో కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి చేతుల మీదుగా కడప మండలం సికే పల్లెలో ఏపీ ట్రాన్స్ కో ఉద్యోగిని గండికోట ఉమ్మే సల్మా ప్రశంసా పత్రం అందుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా అమూల్యమైన సహకారం, సేవలు అందించినందుకు అవార్డు ఇచ్చారు. రాజంపేటకు చెందిన ఈమె స్థానిక ఇన్ ఫ్యాంట్ జీసస్ హై స్కూల్లో 10వ తరగతి వరకు చదువుకున్నారు. ఈమె తండ్రి రాజకీయాల్లో సుపరిచితులు ఇతనికి తెలియని వారే ఉండరు. రాష్ట్ర రవాణా కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గండికోట గుల్జార్ భాష కుమార్తె ఈమె.

## అరవ వెంకటయ్య వీఆర్వో సేవలకు గుర్తింపు



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్న్యూస్** : రైల్వే కోడూరు మండలంలోని చియ్యవరం పంచాయతీలో విఆర్ఓ గా పనిచేస్తున్న అరవ వెంకటయ్య కు ఉత్తమ వీఆర్వోగా సబ్ కలెక్టర్ వైఖోం నిధియా దేవిచే ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆదివారం రాజంపేట ఆర్డీవో కార్యాలయంలో ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అరవ వెంకటయ్య సేవలను గుర్తించి ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆనందోత్సాలతో సహతోటి రెవెన్యూ సిబ్బంది అరవ వెంకటయ్యను అభినందించారు.

## కలెక్టర్ చేతులు మీదుగా ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు అందుకున్న నాగార్జున రావు

**రైల్వేకోడూరు మేజర్న్యూస్** : అన్నమయ్య జిల్లాలో రైల్వేకోడూరు మండల ఎంపీడీవోగాసేవలందిస్తున్నసిహెచ్ నాగార్జున రావు ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు . ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఆయన రాయచోటిలో జరిగే రిపబ్లిక్ డే వేడుకల్లో కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో అవార్డు అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉన్నదని తెలిపారు. ఎంపీడీవోను తోటి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ప్రజలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



# ఘనంగా గణతంత్ర వేడుకలు

**101 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరించిన పుట్టా**



మైదుకూరు, మేజర్‌ణ్యూస్ : మైదుకూరు పట్టణంలో శ్రీకృష్ణ దేవరాయల కూడలిలో ఏర్పాటు చేసిన 101 అడుగుల జాతీయ జెండాను రిపబ్లిక్‌డే సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోజు చాలా శుభదినం. భారీస్థాయిలో కూడలి నందు విద్యార్థిని, విద్యార్థుల మధ్య జాతీయ జెండా ఆవిష్కకరింపజేయడం నా అదృష్టంగా భావిస్తున్నన్నారు. అలాగే ప్రొద్దుటూరు రోడ్డు, బద్వేలు రోడ్డులో ఏర్పాటు చేసిన లైటింగ్ డెకరేషన్‌తో పట్టణం సుందరీకరించబడిందని అందచందాలతో విరాజిల్లుతుందన్నారు. అలాగే కడప రోడ్డులోని మండల కార్యాలయం సమీపంలో అంబేద్కర్ నూతన విగ్రహం ఏర్పాటు చేయడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. పొట్టి శ్రీరాములు దాదాపు 42 రోజులు దీక్షను చేపట్టి ఆంధ్రరాష్ట్రాన్ని అవతరింపజేశారని కొనియాడారు. పురపాలకలలో కొత్త విగ్రహం ఏర్పాటుకు బాధ్యతగా ప్రత్యేకంగా దగ్గర ఉండి పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు బాధ్యతగా తీసుకొని ఆవిష్కరణకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ధనపాల జగన్, మాచనూరు సుబ్బరాయుడు, పండిట్ మల్హోత్ర, బి.ఎన్, శ్రీనివాసులు, ఎ.పి. రవీంద్ర, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసుల రెడ్డి, తహసీల్దారు రాజసింహ నరేంద్ర, సూరిశెట్టి ప్రసాద్, పాఠశాలల బాలబాలికు, కులమతాలకు అతీతంగా ప్రజలు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల లలో జాతీయ పతాకావిష్కరణలతో పాటు జెండా వందన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ముద్దనూరులో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.

## కొండమోటు శ్రీ అభయ ఆంజనేయ స్వామి తృతీయ వార్షికోత్సవం



లింగాల,మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని వెలిగండ్ల సమీపాన ఉన్న తిమ్మంపల్లి క్రాస్ వద్ద కొండమోటు శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి తృతీయ వార్షికోత్సవం సందర్భంగా పరిసర గ్రామాల అందరికీ ఒక పండుగ వాతావరణంలో అక్కడ నెలకొంది. అభయ ఆంజనేయ స్వామి వారికి అభిషేకాలు అర్చనలు పెద్ద ఎత్తున నిర్వహించారు. అక్కడ ఉదయం 10 గంటల నుండి,కోలాట సందళ్లు, భజన కార్యక్రమాలు, భక్తులను అలరించాయి. ఉదయం 11 గంటల నుండి అన్నదాన కార్యక్రమాలు, పెద్ద ఎత్తున నిర్వహించారు. రాత్రి 8 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి జి ఎస్ ఎం డ్రామా గ్రూప్ బృందం చే సాసవల చిన్నమ్మ కథ జరిపించారు.ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ఎస్‌డిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**ఎస్‌డిపిఐ అధ్యక్షులు షేక్ అక్బర్ అలీ**




కడప, మేజర్‌న్యూస్ : కడపలో ఎస్‌డిపిఐ కడప అసెంబ్లీ అధ్యక్షులు షేక్ అక్బర్ అలీ గారి ఆధ్వర్యంలో కడప ఎస్‌డిపిఐ ఆఫీస్ నందు గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగినది. ఆదివారం ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమంలో ఆంధ్ర ప్రాం త ముస్లింల పాత్ర అభినందనీయమని కొనియాడారు. ఆంధ్ర ప్రాంత ముస్లింల అత్యధికంగా పాల్గొనడం వారి త్యాగాలను ఆంధ్ర వాసులు మర్చిపోవద్దు అని బ్రిటిష్ ధరలను ఈ దేశం నుండి తరిమి వేయడం కోసం తమ ప్రాణాలను లెక్కచేయకుండా బ్రిటిష్ దొరలను ఈ దేశం నుండి తరిమి వేయడం తమ ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడా ఉన్నారు. ఈ కార్యక్రమంలో కడప అసెంబ్లీ సెక్రెటరీ షేక్ జాబిర్ అలీ, సెక్రటరీ షేక్ సమీర్, వైస్ ప్రెసిడెంట్ పి.రఫీ, ట్రెజరర్ షేక్ అబ్దుల్ రెహ్మాన్, పి.యూసఫ్, కార్యకర్తలు ఈ రిపబ్లిక్‌డే దినోత్సవం విజయవంతంగా జరిగినది.

# చెన్నూరులో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



చెన్నూరు, మేజర్‌న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సరస్వతి జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి గౌరవ వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తులు మరెందరో నిస్వార్థ స్వాతంత్ర సమరయోధులు కృషి పట్టుదలతో,సమైక్యతతో సాధించిన స్వాతంత్రం అనంతరం రాజ్యాంగాన్ని అమలుపరిచిన తర్వాత 1950 జనవరి 26న స్వాతంత్ర్య భారతదేశం ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు.ప్రతి సంవత్సరం దానికి చిహ్నంగా గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. పోలీస్ స్టేషన్,చెన్నూరు పంచాయతీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరణ చేశారు వారితోపాటు కార్యాలయ సిబ్బంది,ఎంపిటిసిలు జాతీయ పతాకానికి వందనం చేశారు. అంతేకాకుండా మండలం పరిధిలోని ఆయా సచివాలయాలలో,సి హెచ్ సి,మండలం లోని పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.ఈ గణతంత్ర వేడుకలో డిప్యూటీ తహసీల్దార్ వెంకట రమణ, సర్వేయర్ సోమశేఖర్,ఎంఈఓ సునీత,ఎంపీపి చీర్ల సురేష్ యాదవ్,విఆర్‌ఓలు,పోలీస్ సిబ్బంది,విఆర్‌ఏలు,ప్రజాప్రతినిధులు,ఆయా కార్యాలయ,విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా యోగి వేమారెడ్డి విగ్రహావిష్కరణ



మైదుకూరు, మేజర్‌న్యూస్ :మైదుకూరు మున్సిపాలిటీ పరిధి లోని కడప రోడ్డులో మహాకవి యోగి వేమారెడ్డి విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రచనల ద్వారా సమాజాన్ని చైతన్య పరిచిన అభ్యుదయవాది, ప్రజా కవి సంఘ సంస్కార్త శ్రీ యోగి వేమన రెడ్డి అన్నారు. ప్రజాకవి తాత్వికుడు తేలికైన పదాలతో అనుభవాలకు అక్షర రూపం కల్పించి, అలవోకగా ఆట వెలదులను రాసి, పండిత పామరులు మెప్పించిన కవివర్యులు యోగివేమారెడ్డి అని, లోకనీతులు సామాజిక చైతన్యంతో సమాజ మార్పుకోసం ఆరాటపడిన అచ్చమైన తెలుగు కవి. చిత్తూరు జిల్లా చంద్రగిరిలో పుట్టి కొండవీడులో పెరిగారు. చెన్నకేశవస్వామి వరప్రసాదంగా లక్ష్మమ్మ, తుంగకేశవుల దంపతులకు 1412 సంవత్సరంలో జన్మించారని చరిత్రకారులు చెప్తున్నారన్నారు. కొండవీటి రెడ్డి వంశంలో జన్మించిన వేమారెడ్డి సర్వ సౌభాగ్యాలను ఆడంబరాలను త్యజించి తాను తెలుసుకున్న వేదాంత రహస్యాలను జీవిత ధర్మాలను ఉత్తమ మార్గ విధానాలను ప్రజలందరికీ తెలియజేయడానికి దేశమంతా సంచరించారన్నారు. వానకు తడవని వారు, వేమన పద్యం నోటికి రానివారు ఉండరని తెలిపారు. ఈ కార్యక్రమంలో తవ్వ శశిధర్ రెడ్డి, రఘురామిరెడ్డి, ధనపాల జగన్, యుగంధర్, యాపర్ల వెంకటసుబ్బారెడ్డి, పల్లవోలు సుధాకర్ రెడ్డి తదితర కుల నాయకులు పెద్దలు పాల్గొన్నారు,

# అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం హైస్కూలులో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ పి.కేశవులు మాట్లాడుతూ నాటి స్వాతంత్ర్య కోసం నాయకులు చేసిన పోరాటం, చేసిన త్యాగం ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తీరు గూర్చి వివరించారు.తత్ఫలితంగా రిపబ్లిక్ దేశంగా అవతరించిన తీరుని వివరించారు. జాతీయ నాయకుల స్ఫూర్తిని కొనియాడారు. నేటి విద్యార్థని,విద్యార్థులు భవిష్యత్తులో నీతి,నిజాయితీ, ధర్మ బద్ధంగా నడుచుకోవాలి అని దిశా,నిర్దేశాన్ని, ఆదర్శాన్ని తెలియజేశారు.ఉపాధ్యా యులు శ్రీకాంత్ మాట్లాడుతూ దేశాన్ని పాలించడానికి రాజ్యాంగాన్ని రచించడానికి అంబేద్కర్ గారి కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ పి. లక్ష్మీకాంతమ్మ,శ్రీలత, జాబీవుల్లా,ఐజయ్య, అంజి,గిరిజ, శ్రీకన్మెహతాబ్, లక్ష్మి రాజేశ్వరి, ప్రసన్నలక్ష్మి, భవాని, విజయ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు రాజ్యాంగ స్ఫూర్తితో మెలగాలి



వేంపల్లి మేజర్‌న్యూస్: స్థానిక వికాస్ స్కూల్ నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు నజీర్ భాష పతాక ఆవిష్కరణ చేశారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు రాజ్యాంగం కల్పించిన హక్కులను సరైన మార్గంలో ఉపయోగించుకుని మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులు ధరించిన దేశ నాయకుల వేషధారణలు అందరినీ అలరించాయి. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రఫియా మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైష్ణవి పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మైదుకూరు రోడ్డు నందు గల శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా విద్యార్థులు గ్రాండ్ పరేడ్ లో మరియు రకరకాల పిరమిడ్ల విన్యాసాలతో దృశ్య ప్రదర్శన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ ఆర్. రామాంజనేయులు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం వేడుకలు అనేవి పాత రోజుల్లో ఎంత ఘనంగా నిర్వహించే వాళ్ళో దేశభక్తిని ఎలా కలిగి ఉండేవాళ్ళో అని చెబుతూ విద్యార్థులు కూడా దేశభక్తినీ కలిగి ఉండాలని దేశం కోసం నిరంతరం కృషి చేయాలని తెలియజేశారు. కరస్పాండెంట్ డాక్టర్ ఆర్‌వి రామకృష్ణ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం అనేది గణతంత్ర రాజ్యం లేదా గణతంత్రం అనేది ఒక పరిపాలనా విధానం అని. ఇందులో రాజ్యాధికారం ప్రజలది, వారు ఎన్నుకున్న ప్రతినిధులది,గణతంత్ర రాజ్యంలో దేశం పరిపాలకులది కాకుండా ప్రజలందరి సొత్తు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ కేశవరాయుడు ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు వివిధ రకాల సాంప్రదాయమైన వస్త్రధారణంలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఉత్తమ సేవలకు కలెక్టర్‌చే ప్రశంసా పత్రం



ముద్దనూరు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా ముద్దనూరు వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. వ్యవసాయ అధికారిగా ఉత్తమ సేవలను అందించినందుకు గాను ఈ ప్రశంసా పత్రాన్ని పొందడం జరిగిందని వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ముద్దనూరు వ్యవసాయ అధికారి మా రెడ్డి వెంకటకృష్ణారెడ్డి జిల్లా కలెక్టర్‌చే ఈ ప్రశంస పత్రాన్ని స్వీకరించడం జరిగింది.

## స్వాతంత్ర సమరయోధుడిని సన్మానించిన కడప ఆర్డీఓ,కమిషనర్



చెన్నూరు, మేజర్‌న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్ పలపర్తి,కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డిలు ఆదివారం చెన్నూరులో ఉన్న స్వాతంత్ర సమరయోధుడైన పెడబల్లె బాల యల్లారెడ్డిని అయన ఇంటి వద్ద కలిసి పూల మాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు దాదాపు 100 సంవత్సరాలు పై బడిన స్వాతంత్ర సమరయోధుడు బాల యల్లారెడ్డి యోగక్షేమాలను తెలుసుకున్నారు. స్వాతంత్రం కోసం అయన చేసిన పోరాటాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వాతంత్ర పోరాటం కోసం బాల యల్లారెడ్డి చేసిన పోరాటాన్ని వారికీ వివరించారు. నేటి విద్యార్థులకు స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న బాల యల్లారెడ్డి గురించి చెప్పాలన్నారు. ఆర్డీఓ వెంట చెన్నూరు తహసీల్దార్ సరస్వతీ ఉన్నారు.

## కెఎస్ఆర్ఎంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు






కడప సిటి,మేజర్‌న్యూస్ : కె.ఎస్.ఆర్.ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫిజికల్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో కళాశాల క్రీడా మైదానంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ ద్వారా కవాతు చేసి జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు అనంతరం కందుల సంస్థ అధినేత కందుల చంద్ర ఓబుల్ రెడ్డీ (నాని) మాట్లాడుతూ భారతదేశం యొక్క సాంస్కృతిక వారసత్వం మరియు అభివృద్ధి అనేవి దాని ఆత్మకతను ప్రపంచమొద్దెలో ఆకర్షించడానికి లోతుగా అనుసంధానించబడ్డాయి. 76వ గణతంత్ర దినోత్సవం “స్వర్ణిమ్ భారత్: వారసత్వం మరియు అభివృద్ధి” అనీ ఇది భారతదేశం యొక్క సంప్రదాయాలు మరియు ప్రగతికి మధ్య అనుసంధానాన్ని ప్రస్తావిస్తుంది. అని ఉపోద్ఘాటించారు, కెయస్ఆర్ మేనేజ్మెంట్ స్టడీస్ ఇంచార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగమణి మాట్లాడుతూ “మన వివిధ భాషలు, కళా రూపాలు, తాత్వికతలు మరియు మతాలు మన జాతీయ గుర్తింపును ఆకర్షించాయి అన్నారు. కె యస్ ఆర్ ఎం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ ఎన్ ప్రసాద్ గారు మాట్లాడుతూ భారతదేశం అంటే వివిధ సమూహాల సమ్మేళనమే మాత్రమే కాక,భారతదేశం యొక్క సాంస్కృతిక సంపద, అంతర్జాతీయ చర్చలు మరియు మార్పిడి పట్ల గట్టిగా కట్టుబడి ఉండడం, దాని ప్రపంచ స్థాయిని పెంచి మరియు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసింది. అని అన్నారు అనంతరం. కాలేజ్ స్టాఫ్ అందరికీ క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), కె యస్ ఆర్ ఎం కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ ఎన్ ప్రసాద్, కె.ఎస్.ఆర్.ఎం మేనేజ్ మెంట్ స్టడీస్ ఇంచార్జీ ప్రిన్సిపల్ డాక్టర్ నాగమణి, ఫిజికల్ డిపార్ట్మెంట్ హెడ్ వంశీ నాయక్, ప్రోగ్రాం యాంకర్ అనితా గారు వివిధ విభాగాల అధిపతులు, డీన్లు,సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లింగాల మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని తాసిల్దార్ ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్ లో దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అనంతరం 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వందేమాతరం,జనగణమన ఇలాంటి దేశభక్తి గీతాలు పాడి జండా ఎగుర వేశారు. అనంతరం,తాసిల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన దేశ నాయకులను స్మరించుకుంటూ మనము ముందుకు వెళ్లాలని అన్నారు. అలాగే రీ సర్వేర్ రమణారెడ్డికి అవార్డు ఇచ్చారని ఆయన అన్నారు. అనంతరం ఎంపీపీ అలవలపాడు రమాదేవి మాట్లాడుతూ భారత పౌరులందరినీ ఒకే ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి స్వతంత్ర పోరాట ఆశయాలను నెరవేర్చడానికి దేశ నాయకులు ఎంతో కృషి చేశారని ఆ మహానుభావులు రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభవేళ ఈ రోజు అని ఆమె కొనియాడారు. అలాగే ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మన రాజ్యాంగం రావడానికి ఎంతోమంది మేధావులు కృషి చేయడం వలనే భారతం భారతదేశంలోని ప్రజలందరికీ ఈరోజు గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుసూదన్ రావు, డిప్యూటీ తాసిల్దార్ నాగేంద్ర, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామ గంగాధర్ రెడ్డి, మండల సర్వేర్ ప్రభావతి, ఏవో లోకేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ విజయ శ్రీ, ఏపీవో గంగరాజు, పోలీస్ సిబ్బంది,వీఆర్వోలు, మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌కేడి నగర్ సచివాలయంలో 76వ గణతంత్ర దినోత్సవా జాతీయ జెండా ఆవిష్కరణ



గోపవరం, మేజర్‌న్యూస్ ఈ రోజు 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది 17వ వార్డు టిడిపి ఇన్చార్జి బసివి శ్రీనివాసులు లకిడి విజయ్ వైఎస్ఆర్సిపి 14 వార్డు ఇన్చార్జి సరిటాల మౌలాలి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగపలితమే ఈ రోజు మన దేశానికి స్వాతంత్రం వచ్చింది అని అటువంటి మహనీయుని సేవలు మన అందరం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది అని తెలిపారు.వారి యొక్క పోరాటపటిమని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.ఆ మహనీయులు మన దేశానికి చేసిన సేవలు ను కొనియాడారు 1950 జనవరి 26 వ తేదీన మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అని,దీనిని పురస్కరించుకొని ప్రతి ఏటా మనం జనవరి 26 వ తేదీన గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటున్నాము అని తెలిపారు. ఈ రోజు ప్రజాస్వామ్యం దేశం లో ఉండటం విలువను మరియు మన స్వాతంత్ర సమర యోధులు త్యాగాలను గుర్తు చేస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి 16 వార్డు సీనియర్ నాయకులు నిమ్మకాయల గురువిరెడ్డి టీడీపీ 17వ వార్డు సీనియర్ నాయకులు అదెయ్య మస్తాన్ బాబు ఎస్ కే డి నగర్ సచివాలయం విఆర్ఓ కేశవ నరసారెడ్డి అడ్మిన్ సెక్రటరీ మహిళా పోలీస్ మీనా తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల టిడిపి కార్యాలయంలో ఆదివారం తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా లిమారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ మన రాజ్యాంగం చాలా గొప్పదనిమన దేశం సర్వసత్తాక గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన పర్వదినం జనవరి 26. గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. 75 సంవత్సరాలుగా రాజ్యాంగం మన దేశానికి సమగ్రంగా మార్గ నిర్దేశనం చేస్తోంది. రాజ్యాంగ స్ఫూర్తిని అజరామరంగా వర్థిల్లేలా చేయడం మనందరి బాధ్యత. మన దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తిని. రాజ్యాంగ రచన చేసి గణతంత్ర రాజ్యంగా అవతరించడం కోసం జ్ఞాన సంపదను ధారపోసిన మేధావుల ఆదర్శాలను ప్రతి ఒక్కరం అందిపుచ్చుకోవాలి. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాన్యకార్యకర్తనుంచి వైసీపీ మండల అధ్యక్షుని దాకా

### “బాణా”కుమండలపార్టీ పగ్గాలు



రాజుపాళెం, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా ఉన్న కొర్రపాడు గ్రామానికి చెందినబాణావెంకట కొండారెడ్డిని రాజుపాళెం మండలం వైసీపీ కన్వీనర్‌గా నియమించారు ఈ మేరకు బాణావెంకట కొండారెడ్డి ఆదివారం ప్రొద్దుటూరులో నివాసం ఉంటున్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మండల పార్టీ పగ్గాలు అప్పగించినందుకు ఈ పదవికి న్యాయం చేస్తా అన్నారు అందర్నీ కలుపుకుంటూ వైసిపి పార్టీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు బాణా వెంకట కొండారెడ్డి దానధర్మాలు ఇవ్వడంలోనే కాకుండా ఆలయాల అభివృద్ధి ట్రాన్స్ పోర్టు అధినేతగా మంచి పేరు ప్రఖ్యాతులు సాధించారు. మండల వైసిపి పార్టీ కన్వీనర్ గా ఎంపికైన బాణావెంకట కొండారెడ్డిని పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందనలతో ముంచెత్తారు కొర్రపాడు వైసిపి శ్రేణుల్లో సంబరాలు అంబరాన్ని అంటాయి.

## లింగాల జిల్లాపరిషత్ హైస్కూలులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలకేంద్రంలోని ఎగువ లింగాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 76వ గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సాతుపాటి ప్రసాద్ జాతీయజెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు రిపబ్లిక్ డే విశిష్టత, రాజ్యాంగ రచన కోసం మన జాతీయనాయకులు చేసిన కృషి, రాజ్యాంగం నిర్దేశించిన ప్రాథమికహక్కులు, విధులు, ఆదేశసూత్రాలు, మన బాధ్యతలు, దేశ సర్వభౌ మాధికారాన్ని సమైకృతను కాపాడడానికి విద్యార్థులు కంకణ బద్ధులై ఉండాలనే అంశాలను వివరించారు. తదనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈసందర్భంగా చదువులో ప్రతిభ కన పరిచిన, క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను గుర్తించి, వారికి ఉపాధ్యాయులు బహు మతులు ప్రదానం చేశారు. తరువాత విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్ర మంలో లింగాల జిల్లాపరిషత్ హైస్కూలు హెడ్మాస్టర్ ప్రసాద్, వ్యాయామ ఉపా ధ్యాయులు రమేష్ రెడ్డి, దివ్యాంగుల విద్యా సహాయకులు ఇరికిరెడ్డి రఘు నాథరెడ్డి, అటెండర్ షరీఫ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూలో అత్యుత్తమ సేవలు

### డిప్యూటీతాహశీల్దార్ మనోహర్ రెడ్డికి ప్రశంస



రాజుపాళెం, మేజర్‌న్యూస్: రెవిన్యూలో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను రాజుపాళెం మండల డిప్యూటీ తాహశీల్దార్ జె.మనోహర్ రెడ్డికి వైయస్సార్ జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు ఆదివారం జిల్లా కేంద్రమైన కడప నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ మనోహర్ రెడ్డికి ఈ ప్రశంసా పత్రాన్ని అందించారు ప్రజలు రైతుల సమస్యల పరిష్కారం రెవిన్యూ శాఖలో డిప్యూటీ తాహశీల్దార్ మంచి సేవలు అందిస్తున్నారు ప్రజలు రైతులు ఏ సమస్యపై వచ్చిన వారి సమస్యల పరిష్కారంలో ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాహశీల్దార్ మనోహర్ రెడ్డిని రాజుపాళెం తాహశీల్దార్ వెంకటేశ్వర్లు గ్రామ రెవెన్యూ అధికారులు సిబ్బంది అభినందనలతో ముంచేత్తారు.

## సంసిద్ సతీష్ రెడ్డి స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



వేంపల్లి,మేజర్‌న్యూస్: వేంపల్లి పట్టణంలోని సంసిద్ధ సతీష్ రెడ్డి పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి జాతీయ పథకాన్ని ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను ఆయన విద్యార్థులకు వివరించారు గణతంత్ర దినోత్సవం భారతదేశం యొక్క గొప్ప ప్రజాస్వామ్య విలువలకు సంబంధించిన వేడుకని మన రాజ్యాంగాన్ని రూపొందించినప్పటి నుంచి దానిని స్వీకరించే వరకు భారతదేశం ప్రతి పౌరుడి స్వరానికి నిజంగా విలువనిచ్చే గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు. భారతదేశం విభిన్న సంస్కృతులు, భాషలు, మతాలు శాంతియుతంగా సహజీవనం చేసే అపారమైన వైవిధ్యభరితమైన భూమి. గణతంత్ర దినోత్సవం మనకు భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. ప్రతి పౌరుడు సామరస్యంతో జీవించడానికి మన రాజ్యాంగం పునాది వేసింది. ఈ రోజు మనం ఈ చారిత్రాత్మక దినాన్ని జరుపుకుంటున్నప్పుడు ఈ వైవిధ్యాన్ని స్వీకరించి ఐక్యమైన, సంపన్నమైన భారతదేశం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ,వైస్ ప్రిన్సిపాల్ పరిమళ దేవి, లోకేష్, రాయుడు అధ్యాపకులు పాల్గొన్నారు.

## బద్వేల్ వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్:స్థానిక బద్వేల్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ నందు వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ముందుగా జెండాని ఆవిష్కరించి విద్యార్థులకు చాక్లెట్లు పెన్నులు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సిద్దయ్య అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి వాసవి క్లబ్ సెక్రటరీ బచ్చు సందీప్ కుమార్ వనితాక్లబ్ సెక్రటరీ వసుందర వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మెంబర్ కుప్పం వెంకట సుబ్బారావు, ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ కొండపల్లి వెంకట సుభాష్, కొప్పరపు వైభవ్ ప్రసాద్, చాటకొండు వెంకట సుబ్బయ్య, పెసల సుధాకర్ క్లబ్ సభ్యులు శిశు మందిర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విశిష్ట సేవలకు పురస్కారం



మైదుకూరు, మేజర్‌న్యూస్: జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ మరియు ఆం.ప్ర. రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి జిల్లా సమన్వయ కర్తగా వ్యవహరిస్తూ విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు, తగిన నైపుణ్యాలు పెంపొందించి వారు భావి శాస్త్రవేత్తలుగా రూపుదిద్దుకొనేందుకు వైజ్ఞానిక కార్యక్రమాలు నిర్వహించడం, నూతన విజ్ఞాన శాస్త్ర ఆవిష్కరణలను విద్యార్థులకి చేరవేయడం, పిల్లల్లో విజ్ఞాన శాస్త్రం పట్ల జిజ్ఞాసని పెంపొందించే వివిధ కార్యక్రమాలు చేపట్టినందుకు 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కడప పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్‌లు ప్రశంసా పత్రం అందజేశారు.

## ప్రశంసా పత్రం అందుకున్న కానిస్టేబుల్ చంద్రశేఖర్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఐడబ్ల్యూ రైటర్ చంద్రశేఖర్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ల చేత ఆదివారం ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. నిర్వహణలో చేసిన సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రం అందుకున్నట్లు కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపారు. ప్రశంస పత్రం అందుకున్న చంద్రశేఖర్‌కు సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## ఉత్తమ లైన్మెన్‌గా గురుస్వామికి ప్రశంస పత్రం



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు సెక్షన్ నందు ఎగువరామాపురం పంచాయితీ లోని జూనియర్ లైన్మెన్ గా పనిచేస్తున్న ఎస్ గురు స్వామికి మైదుకూరు డివిజన్ నందు డివిజన్ స్థాయిలో బెస్ట్ జూనియర్ లైన్మెన్ గా మైదుకూరు డివిజన్ అధికారి చేతుల మీదుగా ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది ఇందుకుగాను పోరుమామిళ్ల సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిచంద్ర మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ బాబు మరియు తోటి సహాయక సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కలసపాడు మండలంలో ఎటువంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూసుకుంటారని వారు తెలిపారు

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి





కమలాపురం, మేజర్‌న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలు కళాశాలలో ప్రభుత్వ కార్యాలయాలు జాతీయ జెండా ఎగరేసి ఘనంగా నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయం ముందు ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి జాతీయ జెండా ఎగరేసి జండా వందనం చేశారు. అనంతరం నగర పంచాయతీ పరిధిలో ఉన్న మదరస పాఠశాలకు వెళ్లి జెండా వందనం చేశారు. అదేవిధంగా కోర్టు ఆవరణంలో జూనియర్ సివిల్ జడ్జి లావణ్య ఆధ్వర్యంలో న్యాయవాదులు జాతీయ జెండా ఎగరవేసి జండా వందనం చేశారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో తాసిల్దార్ శివరామి రెడ్డి తన సిబ్బందితో జండా ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్లో సీఐ రోషన్ ఎస్ఐ ప్రతాపరెడ్డి తమ సిబ్బందితో జాతీయ జెండా ఆవిష్కరించి జెండా వందనం చేశారు ఎంపీడీవో కార్యాలయావరణంలో ఎంపీడీవో జ్యోతి ఆధ్వర్యంలో సిబ్బంది జెండా ఆవిష్కరణ చేసి జెండా వందనం చేశారు అదేవిధంగా స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయ ఆవరణంలో సబ్ రిజిస్టర్ ఎండి భాష తన సిబ్బందితో జండా ఆవిష్కరించారు నగర పంచాయతీ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మార్పురి మేరి నగర పంచాయతీ కమిషనర్ జగన్నాథం పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరంనగర పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నగర పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు పట్టణం కుమ్మరి వీధిలోని తాలిమే అరెబిక్ మద్రాసలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవంలో ముస్లింలు, హాజీలు పిలుపుమేరకు సీఐ రోషన్, ఖాదర్ బాషా పాల్గొని మువ్వెన్నల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలుపరిచిన రోజునే గణతంత్ర దినోత్సవం జరుపుకుంటామన్నారు భారతదేశంలో భాషలు వేరైనా, మతాలు వేరైనా, ప్రాంతాలు వేరైనా మువ్వన్నెల జెండా సాక్షిగా మనదంతా ఒకటే కులం భారతీయులం. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత పౌరులుగా ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని తెలిపారు అనేక పోరాటాలు, త్యాగాల ఫలితంగా ఏర్పడిన భారతదేశంలో ప్రజలు ప్రజాస్వామ్య రక్షణలో సుభిక్షంగా, సురక్షితంగా జీవించడానికి వీలుగా విద్యావేత్తలు, విజ్ఞానవంతులు, మేధావులు మన రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు.

# శ్రీ చైతన్య హైస్కూల్‌లో ఘనంగా జరిగిన రిపబ్లిక్ డే వేడుకలు

వేంపల్లి, మేజర్‌న్యూస్ :శ్రీ చైతన్య హై స్కూల్ లో రిపబ్లిక్ డే వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అద్భుతమైన నృత్య ప్రదర్శనలు, ప్రేరణాత్మక ప్రసంగాలు, భావోద్వేగ వివిధ నాటకాలతో తల్లిదండ్రులను మంత్రముగ్దులను చేశారు. భారత రాజ్యాంగానికి గల ప్రాముఖ్యతను మరియు భారతీయ పౌరుడిగా ఉన్న కర్తవ్యాలను ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి డైరెక్టర్స్, బి. చేతన్ రెడ్డి, బి. చైతన్య రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాల చైర్మన్ రిపబ్లిక్ డే ప్రాముఖ్యత పై ప్రసంగించి, జాతీయ జెండాను ఆవిష్కరించి, అందరికీ దేశభక్తి పట్ల గౌరవాన్ని ప్రేరేపించారు. ఈ వేడుకలలో భాగంగా వివిధ పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.డ్రాయింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, స్టోరీ టెల్లింగ్, ఎస్సే రైటింగ్,మరియు ఇతర పోటీలలో విజేతలైన విద్యార్థులు సృజనాత్మకతతో పాటు కృషికి ప్రశంసలు



అందుకున్నారు . దేశభక్తి భావాలను, ఐక్యతను మరియు సమాజంపై పౌరుల బాధ్యతను పెంపొందించే సందేశాన్ని విద్యార్థులకు సూచించారు.

# ఉత్తమ లైన్మెన్‌గా రమేష్



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: బ్రహ్మంగారిమఠంలో విద్యుత్ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ ఉత్తమ లైన్మెన్ గా ప్రశంశ పత్రాలు అవార్డు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను భాగంగా మైదుకూరు డివిజన్ కార్యాలయంలో ఉత్తమ ఉద్యోగం గుర్తించారు వారిలో రమేష్ కు డివిజన్ డి ఇ భరణి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందించారు . ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని ఆయన అన్నారు. గతంలో కూడా ఆగస్టు 15న జిల్లా అధికారుల ఎస్పీ చేతు మీదుగా ఉత్తమ లైన్మెన్ గా అవార్డు తీసుకున్నారు. స్థానిక ప్రజలు రైతులు, బంధువులు రమేష్ ను అభినందించారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల స్థానిక సరస్వతి విద్యా మందిర్ నందు 76వ గణతంత్ర దినోత్సవం నిర్వహణలో భాగంగా భారత జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఆవోపా సంఘం అధ్యక్షుడు మేడం దినేష్ కుమార్‌లి, వాసవి క్లబ్ అధ్యక్షుడు రొట్టెల వినోద్ కుమార్, వనిత క్లబ్ అధ్యక్షురాలు మేడ రత్నాలు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు అందజేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పులివెందుల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేసు శ్రీనివాసులు , ఆవోపా సంఘం స్టేట్ కార్యదర్శి మేడ సాయిబాబా, వాసవి క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ దిండుకుర్తి నాగభూషణం, క్లబ్ జోనల్ చైర్ పర్సన్ సగళా మహేంద్ర బాబు , వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షులు మాలేపాటి విజయకుమార్ , యం. పద్మనాభయ్య , మరియు అన్ని క్లబ్బుల సంఘాల కార్యదర్శు మిట్ట మహేశ్వర్ గుప్తా,కోశాధి కారు లు మెంటా హరికిషన్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ సిద్దయ్య స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ప్రియ శిష్యుడు ముడుమాల పంచాయతీ శ్రీ సిద్దయ్య స్వాముల వారిని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దర్శించుకున్నారు. తిరిగి సిద్దయ్య మఠం మఠాదిపతులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదం అందజేశారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ పెద్ద వీరయ్య స్వామి ఆరాధన మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఐమాక్స్ లైట్లు, సిసి రోడ్స్ వివిధ రకాల పనులతో సిద్దయ్య మఠం అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం ముడుమాల శ్రీ సీతా రాములవారిని దర్శించుకున్నారు. అక్కడే జరుగుతున్న సిసి రోడ్స్ ను పరిశీలించారు. అంతర్జాతీయ పోటీల్లో జంపురోప్ ఛాంపియన్ షిప్ లో బంగారు పతకం సాధించిన చిత్రాల జెస్సి నీ అభినందించి ఆర్థికంగా సహాయం చేస్తా అన్నారు. ఈ అమ్మాయి జర్మనీకి వెళ్తుంది అంటే బ్రహ్మంగారిమఠం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగుదేశం మండల నాయకులు ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి, సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్, ముడుమాల తెలుగుదేశం నాయకులు ఆది బోయిన రమణయ్య,జౌకు పల్లి బాలదుగ్గయ్య, మల్లేపల్లి పోతులూరయ్య, ఇతర మండలాల తెలుగుదేశం ఇతర మండల ల తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరణలో పైడికాలువ సచివాలయ సిబ్బంది గైర్హాజరు

## జెండా ఆవిష్కరణలో - పంచాయతీ కార్యదర్శి ఒక్కరే..



వల్లూరు మేజర్ న్యూస్ : భారతదేశమంతటా ఎంతో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు, ఆదివారం వల్లూరు మండల పరిధిలోని రెవెన్యూ ఆఫీస్, మండల పరిషత్ కార్యాలయం నందు, పోలీస్ స్టేషన్, పాఠశాలలో, విద్యాశాఖ, వెలుగు, ఉపాధి, అగ్రికల్చర్ అంతట ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు, కానీ మండల పరిధిలోని పైడికాలువ గ్రామ సచివాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణలో 9 మంది సచివాలయ సిబ్బందిలో 8 మంది గైర్హాజరు సంఘటన గమనార్హం, సచివాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పంచాయతీ కార్యదర్శి కిషోర్, 9 మందిలో ఒక్కరు మాత్రమే హాజరు కావడంపై ఈవోపీఆర్డి శ్రీధర్ ను వివరణ అడగగా గైర్హాజరు అయినా డబ్ల్యూఈఏ, డిఎ, విఎస్, ఏహెచ్ఏ, వీఆర్వో, ఈఏ, ఎంపీ, విఏఏ, ఎనిమిది మందికి సోకస్ నోటీసులు ఇస్తామని తెలిపారు, జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొనకుండా రాజ్యాంగం ప్రకారము పాటించకుండా ఉండే వారిపై ఉన్నత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

# చదువుకున్న స్కూల్ రుణాన్ని తీర్చుకుంటాం



కలసపాడు,మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన 76వ రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలకు 1990-91 10వ తరగతి పూర్వ విద్యార్థులు హాజరై తాము చదివిన పాఠశాలకు ఏదో ఒక రూపంలో రుణం తీర్చుకోవాలని పాఠశాలకు ఆమ్ప్లివేర్,మైక్ సెట్ అందజేశారు. వారు మాట్లాడుతూ ఇదే కాకుండా తమ వంతు పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. రమణ రెడ్డి, ఉపాధ్యాయులు రమణయ్య, భాస్కర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, వెంకటనారాయణ, నాగయ్య, మాభుషన్, రత్నకుమార్, సుమన్, పూర్వ విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మురళిదర్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మురళిధర్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి, రైల్వేకోడూరు ఆర్ఎస్ రోడ్ పట్టణంలో నివాసం ఉంటున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్ ను టీడీపి పార్టీ నాయకులతో కలసి మర్యాదపూర్వకంగా కలిశారు.



## గుండెపోటుతో వ్యక్తి హఠాన్మరణం



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలం, బురకాయలకోటకు చెందిన పి.సుబ్రహ్మణ్యం (52) సంవత్సరాలు అనే వ్యక్తి గుండెపోటుతో మరణించాడు.బురకాయలకోట నందు కాపురం ఉంటు న్న పి.సుబ్రహ్మణ్యం నాయి బ్రాహ్మణ తన వృత్తిలో ఉండగా ఆదివారం ఉదయం పదిన్నర గంటల సమయంలో గుండెపోటుతో మరణించినట్లు, బాధితునికి మూడు సంవత్సరాలుగా బీపీ,షుగర్ ఉండడంతో తన వృత్తిలో ఉండగా ఒకేసారి కుప్పకూలిపోయాడని సుబ్రహ్మణ్యం కొడుకు రెడ్డి శ్రీనివాసులు మరియు కుమార్తె అనూష తెలిపారు.విషయం తెలుసు కున్న మాజీ సర్పంచ్ ఎర్రగుడి సురేష్,కె.వి.ఆర్ భజంత్రీ రామాంజులు, పజులు, గోపాల్ రాజు,తిప్పరాజు,ఆది,శ్రీనివాసులు తదితరులు వెళ్లి బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి కూటమి ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## ఉత్తమ పరిపాలనా అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్న ఏవో

**పెనగలూరు, మేజర్‌న్యూస్ :** పెనగలూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు పనిచేస్తున్న ఏవో పద్మభూషణ్ రెడ్డి తన విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారని తెలుసుకొన్న సబ్ కలెక్టర్ నికోమా నదియా దేవి గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పద్మభూషణ్ రెడ్డిని ప్రశంసించి అతనికి ఉత్తమ పరిపాలన అధికారిగా ప్రశంశా పత్రం అందజేయడం జరిగింది. అంతేకాకుండా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా మన ఏవో పద్మభూషణ్ రెడ్డి లాగా తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని తెలియజేశారు.



# మిట్స్ కళాశాలలో అబ్బురపరిచిన రిపబ్లిక్ డే వేడుకలు

### – హాజరైన ఆర్ఆర్ఆర్ అకాడమీ ప్రెసిడెంట్ ఎన్.ద్వారకనాథ్

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అం గళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఆది వారం 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘన ంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్ఆర్ఆర్ అకాడమీ ప్రెసిడెంట్ ఎన్.ద్వారకనాథ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ముఖ్యంగా దేశ అభివృద్ధిలో యు వత పాత్ర ఎంతో కీలకమన్నారు. మన ప్రపం చంలో అనేక దేశాలలో టెక్నాలజీ పరమైన ఉద్యో గాలు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎన్నో ఉన్నాయని ప్రపంచంలో ఎక్కడైనా విద్యార్థులు ఉద్యోగాలు చేయగలిగే





స్థాయికి ఎదగాలని అన్నారు. కళాశాల ఎన్.సి.సి క్యాడెట్స్ చేసిన సేవలు వారు సాధించిన పథకాలునుప్రశంసిస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హిందూ, ముస్లిం క్రిస్టియన్ మతపరమైన విద్వేషా లకు దూరంగా ఉండాలని నాటక ప్రదర్శన ద్వారా కలశాలలోని ఏం.ఎస్.ఆర్ క్లబ్ వారు స్కిట్ ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,డాక్టర్ సి.కమల్ బాషా,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదర్,ఎన్.సి.సి లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్‌కుమార్,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయభారతి పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### – ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న పూర్వ విద్యార్థినికి సన్మానం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఆదివారం పాఠశాల ప్రాంగణంలో విజయ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు ఆధ్వర్యంలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పూర్వ విద్యార్థిని ఆర్.తేజశ్వని ప్రతిభను మరింతగా ప్రోత్స హించేందుకు జ్ఞాపికతో సన్మానించారు.పదవ తరగతిలో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించడమే కాకుండా,ఇంటర్ మొదటి సంవత్సరంలోనూ ఉత్తమ మార్కులతో రాణించడం పట్ల డాక్టర్ ఎన్.సేతు అభినందించారు.అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్స రంలోనూ మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యకు పేదరికం అడ్డుకాదని వారి సామర్థ్యానికి ఫలితాల ద్వారా ప్రతిభను చాటిచెప్పాల న్నారు.అనంతరం విద్యార్థిని తేజశ్వని మాట్లాడుతూ విజయ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అంటేనే క్రమశిక్షణకు,ఉత్తమ విద్యా బోధనకు,విలువలకు వారధిఅని పేర్కొన్నారు.ఇందులో విద్యాసంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు మరియు ప్రిన్సిపాల్ అధ్యాపకులు



అన్నివిషయాల్లో తనకు అండగా నిలిచి తనలో స్ఫూర్తిని నింపారన్నారు.ఎప్పటికి తాను రుణపడి ఉంటానన్నారు.ఈకార్యక్రమంలో శ్రీచైతన్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు,వైస్ ప్రిన్సిపాల్ మధు కర్‌రెడ్డి,అధ్యాపకులువిద్యార్థులు పాల్పాల్గొన్నారు.

# నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ పురస్కారం గర్వకారణం

### – రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ హర్షం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఏజ్ పెరిగినా క్రేజ్ తగ్గని నందమూరి నటసింహం, నటనకు, సేవకు,రాజకీయలకు అన్‌స్టాపబుల్ అంటున్న లెజెండరీ నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం ప్రకటించడం సర్వత్రా హర్షించదగిన విషయమని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేష్ పేర్కొన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆర్‌జే వెంకటేష్ మాట్లాడుతూ పద్మభూషణ్ పురస్కారం వరించిన బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు. నవరత్న నందమూరి తారకరామారావు అసలు, సిసలైన నట వారసుడిగా, నారా,నందమూరి కుటుంబలకు వారధిగా నందమూరి బాలకృష్ణ నిలవడం గర్వించదగిన విషయమన్నారు.తండ్రి వారసత్వంగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి,తండ్రి గెలుపొందిన హిందూపురం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన బాలకృష్ణ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామా రావుకు తగ్గతనయుడుగా వెలుగొందుతున్నాడని కొనియాడారు.సేవే పరమావధిగా క్యాన్సర్ వచ్చే రోగులకు అత్యంత ఆధునిక వైద్యం అందించడానికి



బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎన్నో సేవలుఅందించడంజరుగుతోందని అన్నారు. వైవిధ్య మైన నటన ద్వారా ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్రవేసిన నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారానికి అర్హుడన్నారు.పురస్కారం ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# చిట్వేలిలో రక్తదాన శిబిరం విజయవంతం

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం గణతంత్ర దినోత్సవ సందర్భంగా చిట్వేల్ హెల్పైన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం 62 మంది రక్తదాతలతో విజయవంతంగా ముగిసింది.ఈ రక్తదాన శిబిరాన్ని రక్తదానశిబిరాల నిర్వాహకుడు గాడి ఇంతియాజ్ అహ్మద్, సి.హెచ్.ఎస్ కార్యవర్గ సభ్యులు మన్నూరు భాస్కర్ రెడ్డి,గాల శివారెడ్డి, అలిశెట్టి పెంచలయ్య, వర్ణ కుమార్ రాజు, కందుల నరసింహనాయుడు, బొంతల శివ నాగేశ్వరరావు తదితరులు కట్టుదిట్టమైన ఏర్పాట్లతో, విచ్చేసిన రక్తదాతలకు, బ్లడ్ బ్యాంక్ వారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా సదుపాయాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు సిఐ వెంకటేశ్వర్లు తమ స్టాఫ్ తో కలసి హాజరై స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.అలాగే చిట్వేల్ ఉప సర్పంచ్ ఉమా మహేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ డాక్టర్ చంద్రశేఖర్, సమ్మెట వీరాంజనేయ రాజు,రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహ, ఎంపీటీసీ నాగార్జున, మాజీ ఎంపీటీసీ శివశంకర్ రాజు, జనసేన మండలాధ్యక్షుడు మాదాస నరసింహ ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి విచ్చేసి రక్తదాతలను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా సి.ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా రక్తదానం చాలా గొప్పదని, ప్రతి ఒక్కరూ ఓ సామాజిక బాధ్యతగా అలవాటు చేసుకోవాలని, సామాజిక సేవా కార్యక్రమాలలో ముఖ్యంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడంలో చిట్వేలి మండలం రక్తదాతల నిలయంగా జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుందని, ఈ దిశగా సమాజ సేవ చేస్తున్న కార్యకర్తలు అందరినీ ప్రసంశించారు.సిహెచ్ఎస్ సంస్థ వ్యవస్థాపకుడు మనూరు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో గొప్ప మనసుతో ముందుకు వచ్చిన రక్తదాతలు అందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు, కార్యక్రమ నిర్వహణకు సహకరించిన జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్ మరియు వారి ఉపాధ్యాయ బృందానికి, అలాగే నిస్వార్థంతో సిహెచ్ఎస్ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలను చేపడుతున్న కార్యవర్గ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు.ఈ రక్తదాన కార్యక్రమం నిర్వహణలో సి.హెచ్.ఎస్ కార్యవర్గ సభ్యులతో పాటు, మానవతా సభ్యులు యువ సామాజిక కార్యకర్తలు కంచర్ల సుధీర్, నవీన్, పెద్దంగారి సాయి, అవినాష్, కుమార్,కస్తూరిమని, పవన్ రాజు, హజరత్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు...



# హంద్రీ-నీవా కాలువ సామార్థ్యాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచాలి



– సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య డిమాండ్

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం మొలకలచెరువు మండల వ్యవసాయ మార్కెట్ ఎదురుగా సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.హంద్రీ-నీవా కాలువ సామర్థ్యాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచి,ఆయకట్టు భూములకు సాగునీరు ఇచ్చేందుకు అవసరమైన నిధులను రాష్ట్ర బడ్జెట్లో కేటాయించాలని,హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు తక్షణమే సస్పెండ్,పంట కాల్వల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని సీపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆయన సూచనల మేరకు సీపీఐ ఆధ్వర్యంలో తంబళ్లపల్లి నియోజకవర్గం రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున ఆధ్వర్యంలో ములకలచెరువు మండలం మార్కెట్ యార్డ్ ఎదుట తెలిపారు.రైతు సంఘం అన్నమయ్య జిల్లా ఉప కార్యదర్శి అంజనప్ప మాట్లాడుతూ కరువు పీడిత ప్రాంతంగా వున్న రాయలసీమ పంటపొలాలకు నికరసాగు జలాలు తీసుకరావడానికి గతం నుండి అనేక ప్రతిపాదనలు చేయబడ్డాయని,వ్యవసాయం కనీసంగా జీవించాలంటే సాగులోని 30 శాతం భూమికి కనీస సాగునీటి వనరులు కల్పించాలని "జాతీయ ఇరిగేషన్ కమీషన్ 1972లో సూచించిందని తెలిపారు.హంద్రీ-నీవా ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 80,000 అనంతపురం జిల్లాలో రెండు దశల కింద 3,45,000, కడప జిల్లాలో 37,500బీ చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సి వుంది. అయితే ప్రస్తుత కాలువ సామర్థ్యం అందుకు అనుగుణంగాలేదు.కాలువ వెడల్పు కోసం రైతులు,రైతు సంఘాలు,రాజకీయ పార్టీలు చేసిన ఆందోళనల తర్వాత 07-06-2021న జివో నెంబర్ 29 విడుదల చేసిందన్నారు.దీని ప్రకారం 6,300 సామర్థ్యంతో కాలువ నిర్మాణం చేపడుతామని,అందుకు రూ.6,182 కోట్లు ఖర్చు అవుతాయని అంచనా వేసారు. అయితే నిధులు విడుదల చేయకపోవడంతో పనులు జరగలేదని ఆరోపించారు.గత ప్రభుత్వం హంద్రీనీవా కాలువ వెడల్పుకు, పంట కాలువల నిర్మాణానికి నిధుల ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహాన్ని మొన్నటి ఎన్నికల్లో వ్యక్తం చేసి తెలుగుదేశం కూటమి ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో గెలిపించారు.వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధికి కీలకమైన సాగునీటి వనరులను కలిపిస్తారని రైతాంగంలో వున్న ఆశలను నెరవేరుస్తామని పాలకులు చెపుతున్న మాటలు ఆచరణలో అమలు చేయడం లేదని ఆరోపించారు.రాయలసీమ జిల్లాలకు హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా దాదాపు 6 లక్షలకు పైగా ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రభుత్వాలు మారుతున్న రాయలసీమ సాగునీటి వనరుల అభివృద్ధి ఆశించినంతగా జరగడం లేదన్నారు.కాలువ వెడల్పు చేయకుండా లైనింగ్ చేయడానికి 404,404 జీవోలను విడుదల చేసిందన్నారు.రూ.930 కోట్ల నిధులను విడుదల చేసిందని,ఇది సాధ్యమయ్యే పరిస్థితి లేదన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుఏయుటిసిఆటోకార్మికసంఘం ఏఈటిసి కార్పెంటర్స్ యూనియన్ సిపిఐనాయకులురైతుసంఘంనాయకులు,రైతులుసుబ్బన్న,శివప్ప నాగమల్లు, ఉత్తన్న,ఆటో చంద్ర,ఎల్లప్ప,చౌడప్ప,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ నుండి ప్రశంసా పత్రం అందుకున్న ఆ యువ ఇంజినర్



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అనుంపల్లి గ్రామానికి చెందిన గుత్తి జగదీష్ కుమార్ తన చదువుకున్న వయసునుండే నిబద్ధత నిజాయితీతో వ్యవహరించేవాడు కష్టించి పనిచేసే తత్వం అలవాటు చేసుకున్న అతను అత్యుత్తమ ర్యాంకుతో విద్యానికేతన్ లో ఇంజనీరింగ్ పూర్తి చేసి తరువాత ప్రభుత్వం నిర్వహించిన పరీక్షల్లోఎంపికైఇంజనీర్‌గాబాధ్యతలు స్వీకరించాడు అజాతశత్రువు లాంటి మనస్తత్వం తనకు ఏ పని అప్పజెప్పినాఆ పనిని పూర్తిచేసే అంతవరకు అహర్నిశలా కష్టపడడం అతనికి జిల్లా స్థాయిలో గుర్తింపునించింది రిపబ్లిక్ డే ఉత్సవాలలో ఉత్తమ ప్రతిభావంతులను గౌరవించే తత్వం ఉంది అందులో చిట్వేలి మండలం నుండి పి ఆర్ ఇంజనీర్గా పనిచేస్తున్న గుత్తి జగదీష్ కుమార్ జిల్లా కలెక్టర్ నుండి ఉత్తమ ప్రశంసా పత్రం మెమొంటో స్వీకరించారు ఆయనకు అవార్డు రావడంతో సహచర ఉద్యోగస్తులు సంతోషం వ్యక్తం చేశారు వ్యక్తం చేశారు అలాగే తన సొంత ఊరు అయిన ఆ గ్రామంలో బంధువులు స్నేహితులు గుత్తి జగదీష్ కుమార్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావడానికి నిజాయితీగా వ్యవహరిస్తూ అజాతశత్రుగా ఉంటూ ఉన్నతాధికారుల ఆదేశాలు ఇచ్చినప్పుడు కచ్చితంగా వాటిని పాటించాను తనకు అవార్డు రావడానికి సహకరించిన ఉన్నత అధికారులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది తన జీవితంలో ఇది మరుపురాని క్షణమని అన్నారు.

# వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ జె.అభిషేక్ కు ప్రశంసా పత్రం

– గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అందజేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నందు జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా సచివాలయం ప్రశాంత్ నగర్ వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ మరియు సొసైటీ కాలనీ -2 ఇంచార్జి జె.అభిషేక్ ప్రశంసా పత్రం అందుకున్నారు. 2024-2025 సంవత్సరంలో విధులలో ప్రజలకు అందించిన అత్యుత్తమ సేవలను గుర్తిస్తూ జిల్లా కలెక్టర్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసా పత్రాన్ని అందించి అభినందనలు తెలిపారు.ఇదేవిధంగా రానున్న రోజుల్లోనూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించి సహకారాలు అందించాలని సూచించారు.ఈ సందర్భంగా వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ జె.అభిషేక్ మాట్లాడుతూ తన సేవలను గుర్థిస్తూ



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకోవడం గర్వంగా ఉందని ఇది తన బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు.ఇదేస్ఫూర్తితో ప్రజలకు మరింత బాధ్యతగా సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

# ఎంపీపీయూపీ ప్రభుత్వ పాఠశాలలో జండా ఆవిష్కరణ

– వాసవి క్లబ్,వనిత క్లబ్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం జనవరి 26 తేదీ 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రైల్వేకోడూరు చిట్వేల్ రోడ్డు విస్డం స్కూల్లోఉన్నటువంటిఎంపీపీయూపీప్రభుత్వపాఠశాల నందు జండా ఆవిష్కరణ చేసి విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ పోటీ ధరలకు తరగతుల వారీగా ల36 బహుమతులను వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ తరఫున అందించడం జరిగినది. విద్యార్థులకు కామిశెట్టి గోవర్ధన్ రావు చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు వాసవి క్లబ్ వనితా క్లబ్ కుటుంబ సభ్యులందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. ఈ అవకాశంమాకుఇచ్చినటువంటిఎంపీపీయూపీప్రభుత్వపాఠశాల ఉపాధ్యాయులందరికీ మా యొక్క ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు అంతేకాకుండా కార్యక్రమంలో వాసవి క్లబ్ వనితా క్లబ్ సభ్యులందరూ పాల్గొనడం జరిగినది.



# ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు



**రామాపురం మేజర్‌న్యూస్ :** రామాపురం 76వ గణతంత్ర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ రామాంజనేయులు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో జాషువా పోలీస్ స్టేషన్ లో ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద ఏవో నాగమణి ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ రామకృష్ణుడుఉపాధికార్యాలయంవద్దఏపీవోపెంచలయ్య వెలుగు కార్యాలయం వద్ద ఏపి ఎం దేవయాని ప్రభుత్వం ప్రవేట్ పాఠశాల వద్ద ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాల కరస్పాండెంట్లు గ్రామ సచివాల వద్ద గ్రామ సర్పంచులు నాగభూషణ్ రెడ్డి మునీర్ భాష రాజమ్మ సరోజమ్మ చిట్లూరు గ్రామ సచివాలయం వద్ద టిడిపి నాయకులు గాలివీటి సురేంద్ర రెడ్డి ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ జిల్లాకమిటీ సభ్యుడు వెంకటరమణ జాతీయ త్రివర్ణ పతాకాన్నిఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశానికి కావలసిన రాజ్యాంగాన్ని ముసాయిదా కమిటీ చైర్మన్‌గా అంబేద్కర్ రచించి మనమేస్వాతంత్రాన్నిఅమలుచేసుకున్నారోజునగణతంత్రవేడుకలు జరుపుకుంటున్నారు ప్రాథమిక హక్కులు బాధ్యతలు చట్టాలు అమలు చేసుకుంటూ సర్వ స్వతంత్ర దేశంగా భారత వని ఆవర్భ మించినఈ రోజు అన్నారు.

# అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు విజ్డమ్‌సీబీఎస్సీస్కూల్.విజ్డమ్‌సెంట్రల్ స్కూల్ విద్యాసంస్థల నందు అంగరంగ వైభవంగా అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి మరియు దేశానికి గర్వకారణమైన స్వతంత్ర సమరయోధులు మరియు జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యతను గురించి మరియు ప్రతి పిల్ల వాడు దేశభక్తి కలిగి ఉండాలి అని కరస్పాండెంట్ టి.ప్రదీప్ తెలియచేసారు.గణతంత్ర దినోత్సవం జాతీయ జెండా గౌరవార్థకంగా విజ్ డమ్ స్కూల్ యొక్క కరస్పాండెంట్ టి.ప్రదీప్ , అకాడమిక్ డీన్ టి.మధన్ మోహన్ , ప్రిన్సిపల్ మేడం టి.ప్రియాంక ఆధ్వర్యంలో 500అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరిం చి, కోడూరు పురప్రజలకు,విద్యార్థినీ విద్యార్థులకు దేశభక్తిని, ఐక మత్యం గురించిచాటింపువేస్తూ,నినాదాలు చేస్తూ, పోలీ సువారి ఆద్వర్యంలోర్యాలీనిర్వహించారు.దేశనాయకుడైన అంబేద్కర్ స్వతంత్ర సమరయోధులైన మహాత్మా గాంధీ అల్లూరి సీతారామరాజువిగ్రహాలకిటి. ప్రదీప్ పాదాభి వందనంచేసి పూలమాలవేసిదేశభక్తినిచాటుకున్నారు. పాఠ శాలఉపాధ్యాయినిఉపాధ్యాయులు,విద్యార్థినీవిద్యార్థులు గణతంత్ర దినోత్సవవేడుకలలోపాల్గొని విజయవంతం చేశారు.



## రాజ్యాంగాన్ని, పరిరక్షించాలని,రైల్వే కోడూరులో సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన,ధర్నా




**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** 76వ, రిపబ్లిక్ డే, సందర్భంగా, అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరులో ఆదివారం, అంబేద్కర్ విగ్రహం వద్ద, సిఐటియు ఆధ్వర్యంలో, రాజ్యాంగ రాజ్యాంగాన్ని, పరిరక్షించాలని,నిరసన కార్యక్రమం, జరిగినది. ఈ కార్యక్రమానికి, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి, ఎస్ శ్రీలక్ష్మి, ఏపీఎండిసి జేఏసీ పోరాట కమిటీ కన్వీనర్ ఆర్ వెంకటేష్, మాట్లాడుతూ,కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి, మనువాద సిద్ధాంతాన్ని, అమలు చేయాలని, పార్లమెంట్ సాక్షిగా, కేంద్ర హోం మంత్రి, అమిత్ షా, అంబేద్కర్ ని అవమానించారన్నారు. సర్వసత్తాక లౌకిక, గణతంత్ర ప్రజాస్వామ్య, సోషలిజాన్ని, భిన్నత్వంలో ఏకత్వాన్ని, రాజ్యాంగంలో పొందుపరిచారు అన్నారు. మను వాదాన్ని అమలు చేయడానికి, లౌకిక, సోషలిజం, పదాలను తొలగిస్తున్నారు అన్నారు. దేశ సంపదను, కార్పొరేట్లు, పెట్టుబడుదారులకు, దోచే పెట్టడానికి, లేబర్ కోడులు, మార్చి వేసిందన్నారు. కార్మికులకు పని భారం పెంచి, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా, పెట్టుబడుదారులకు, అమ్మేస్తున్నారన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలు, రద్దు చేయాలన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు, రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రైవేటీకరణ, ఆపాల న్నారు. విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం, పెంచిన విద్యుత్ చార్జీల భారాన్ని ఉపసంహరిం చుకోవాలన్నారు. విభజనచట్టం హామీలనుఅమలు చేయాలని , కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకన్నా ఆపాలన్నారు. ఏపీ ఎండిసీ, సిఅండ్ డి, ధర తగ్గించి బల్క్ టెండర్, తక్కువ ధరతో, పోటీ లేకుండా పిలిచిన, టెండర్ను ప్రభుత్వ ఉపసారించుకోవా లన్నారు. గౌరవ వేతనంతో, అంగన్వాడి, ఆశ, ఆనిమేటర్స్, ఫీల్డ్ ఫీల్డ్ అసిస్టెంట్స్,స్కీం వర్కర్లకు, కనీస వేతనాలు26000 చెల్లించాలన్నారు. ఔట్సోర్సెస్‌కార్మికుల్ని,రెగ్యులర్ చేయాలన్నారు. అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలన్నారు. రాజ్యాంగాన్ని, పరిరక్షించాలని, రైల్వే కోడూరు లో, సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద, నిరసన, ధర్నా76వ, రిపబ్లిక్ డే, సందర్భంగా, అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరులో ఆదివారం, అంబేద్కర్ విగ్రహం వద్ద, సిఐటియు ఆధ్వర్యంలో, రాజ్యాంగ రాజ్యాంగాన్ని, పరిరక్షిం చాలని,నిరసన కార్యక్రమం, జరిగినది. ఈ కార్యక్రమానికి, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి, ఎస్ శ్రీలక్ష్మి, ఏపీఎండిసి జేఏసీ పోరాట కమిటీ కన్వీనర్ ఆర్ వెంకటేష్, మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి, మనువాద సిద్ధాంతాన్ని, అమలు చేయాలని, పార్లమెంట్ సాక్షిగా, కేంద్ర హోం మంత్రి, అమిత్ షా, అంబేద్కర్ ని అవమానించారన్నారు. సర్వసత్తాక లౌకిక, గణతంత్ర ప్రజాస్వామ్య, సోషలిజాన్ని, భిన్నత్వంలో ఏకత్వాన్ని, రాజ్యాంగంలో పొందు పరిచారు అన్నారు. మను వాదాన్ని అమలు చేయడానికి, లౌకిక, సోషలిజం, పదాలను తొలగిస్తున్నారు అన్నారు. దేశ సంపదను, కార్పొరేట్లు, పెట్టుబడుదారులకు, దోచే పెట్టడానికి, లేబర్ కోడులు, మార్చి వేసిందన్నారు. కార్మికులకు పని భారం పెంచి, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా, పెట్టుబడుదారులకు, అమ్మేస్తున్నారన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలు, రద్దు చేయాలన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు, రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రైవేటీకరణ, ఆపాలన్నారు. విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం, పెంచిన విద్యుత్ చార్జీల భారాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలన్నారు. విభజనచట్టం హామీలనుఅమలు చేయాలని , కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకన్నా ఆపాలన్నారు. ఏపీ ఎం డిసీ, సి అండ్ డి, ధర తగ్గించి బల్క్ టెండర్, తక్కువ ధరతో, పోటీ లేకుండా పిలిచిన, టెండర్ను ప్రభుత్వ ఉపసారించుకోవాలన్నారు. గౌరవ వేతనంతో, అంగన్వాడి, ఆశ, ఆనిమేటర్స్, ఫీల్డ్ ఫీల్డ్ అసిస్టెంట్స్,స్కీం వర్కర్లకు, కనీస వేతనాలు 26000 చెల్లించాలన్నారు. ఔట్సోర్సెస్ కార్మికుల్ని, రెగ్యులర్ చేయాలన్నారు. అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో,కెవిపిఎస్ జిల్లా కన్వీనర్, ఓబిలి.పెంచలయ్య, సిఐటి యు మండల కార్యదర్శి, పి జాన్ ప్రసాద్, సిఐటియు ఉపాధ్యక్షులు, లింగాల యాదయ్య, సిఐటియు సీనియర్ నాయకులు, మోడీ సుబ్బరామయ్య, ఓబులవారి పల్లె మండలం, సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు, టి రాధాకుమారి, ఎన్ పెం చలయ్య, అంగన్వాడి యూనియన్, కోడూరు,ప్రాజెక్టు అధ్యక్షురాలు, ఎన్ .రమాదేవి, కోశాధికారి పద్మ, చిట్వేల్ ప్రాజెక్టు కన్వీనర్, వై సుజాత, సిఐటియు కోశాధికారి, కరతోటి హరి నారాయణ, విద్యుత్ కార్మిక నాయకులు, అంకయ్య, ఐకెపి, మండల నాయకులు, ఎన్.ఆనంద్, బిల్డింగ్ నాయకులు, కేశవులు, ఏపీఎండీసీ నాయకులు, పొలగంటి,రమణ, శివ,వ్యవసాయ కార్మిక సంఘం, మండల నాయకులు, బొజ్జ శివయ్య, వెంకటరమణ, నారాయణ, పాల్గొన్నారు.

## జాతీయ జెండాను బికేయంయు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పండు గోల మణి జాతీయ జెండా ఎగరవేశారు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ కార్యాలయం దగ్గర జాతీయ జెండాను బి కే యం యు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పండు గోల మణి ఎగరవేయడం జరిగినది ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. . సిపిఐ కోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్. వ్యవసాయ కార్మిక సంఘం రైల్వే కోడూరు ఏరియా కార్యదర్శి ఎం జయరాం. డిహెచ్‌పిఎస్ రైల్వే కోడూరు ఏరియా కార్యదర్శి మోడీ శివయ్య హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా పండు గోల మని. జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూస్వాతంత్ర భారతావని మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 26న 21 ఫిరంగుల సెల్యూట్ స్వీకరించడంతోపాటూ, భారత జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారు. దాదాపు 200 ఏళ్ల బ్రిటిషర్ల పాలన అనంతరం.. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చినా.. 1950వ దశకంలోనే భారత్‌కు సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది అన్నారు. ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి ఎందరో స్వరాజ్య పోరాటంలో సమిధులుగా మారారు. భారత రాజ్యాంగ సభలో 1949నవంబర్26నరాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా హోర్దించేందుకు 1950 జనవరి 26 లో దీనిని ఒక ప్రజాతంత్ర పోరాటాలపద్ధతితోపాటుగాఅమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు అని అన్నారు ఈ కార్యక్రమం లోపాల్గొన్నవారుడిహెచ్పిఎస్ఓబులవారి పల్లిమండల కార్యదర్శి కటారి గోపాల్. వికలాంగుల సంఘం కోడూరు మండల కార్యదర్శి ఇంద్రాణి. ఏఐవైఎఫ్ నాయకులు దస్తగిరి. శివమణి పాల్గొనడం జరిగినది

## జడ్పీహెచ్ గర్ల్స్ హైస్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రైల్వే కోడూరు(రూరల్) మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు చెప్పేది చిట్వేల్ నందు ఉన్న జడ్పీహెచ్ గర్ల్స్ హై స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సి రామయ్య మాట్లాడుతూ ప్రతి ఏటా రిపబ్లిక్ డేని దేశవ్యాప్తంగా జరుపుతారు. ఇది జాతీయ పండుగ, మనం కూడా ప్రతి ఏడాది గణతంత్ర దినోత్సవం జరుపుకుంటూ ఉంటాం. అయితే ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవానికి, జనవరి 26 గణతంత్ర దినోత్సవానికి చిన్న తేడా ఉంది,ప్రతి దేశానికీ రాజ్యాంగం ఉంటు ంది. అలా ఒక రాజ్యాంగ విధానాన్ని నిర్దేశించుకుని మొదలుపెట్టిన రోజునే గణతంత్ర దినోత్సవం అంటాం.మన దేశాన్ని 200 ఏళ్ల క్రితం ఆంగ్లేయులు పరిపాలించారు. పరి పాలించారు. వారు పాలించి నంత కాలమూ దేశపరిపాలన బ్రిటిష్ రాజ్యాంగం ప్రకారమే జరిపిగేది వాళ్లు వెళ్లిపోయారు. అప్పుడు మన దేశాన్ని మనమే పాలించుకోవాలి . అందుకు తగ్గట్టు రాజ్యాంగాన్ని కూడా తయారుచేసుకోవాలి. అలా మన దేశానికీ ఓ రాజ్యాంగం తయారైంది. అలా తయారైన రాజ్యాంగాన్ని మొదలుపెట్టిన రోజే 1950, జనవరి 26 న ఏర్పడిందని అన్నారు. అప్పటినుండి మనము ప్రతి ఏడాది జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ పండుగగా దేశవ్యాప్తంగా శ్రద్ధగా జరుపుకుంటున్నాం.మనకు 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. రాజ్యాంగం తయారుచేయడానికి ఎంతో మంది మేధావులు ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలిం చారు. ఎన్నో అంశాలతో చాలాకాలం పాటు కృషి చేసి రూపొందించారు. మేధావులు కృషిచేసిన ఈరాజ్యాంగము తయారుచేయటానికి రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది. ఈమేధావుల కృషిఫలితంగా అనేక సవరణల అనంతరం 1949 నవంబరు 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదిం చింది. భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలములో పూర్తి చేశారు. ప్రపంచములోనే అతి పెద్ద రాజ్యాంగంగా మనదేశ రాజ్యాంగం పేరుపొందింది. అలా తయారైన రాజ్యాంగాన్ని 1950 జనవరి 26 నుంచి అమలుపరిచారు.నాటి నుండి భారతదేశము, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా రూపొందించ బడిందని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ యాదవ్, సుధాకర్, దశరథ రాజు, వెంకటరమణ, ప్రమీల, మల్లేశ్వరి, ప్రియాంక రాయి, గురు ప్రమీల, విజయలక్ష్మి మయూరి,సుధా హై స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

– రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ వెల్లడి





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** బెంగళూరు వైదేహి ఆసుపత్రి సౌజన్యంతో మదనపల్లి రాయల్ యూత్ సొసైటీ మరియు రాయల్ యూత్ మహిళ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది.ఇందులో భాగంగా గుండె,కిడ్నీ,క్యాన్సర్, గ్యాస్ట్రిక్, న్యూరో,పాల్మిక్ సర్జరి మరియు ఎకో,ఈసిజి ఉచితంగా 600 మంది మరియు ఎకో 120 మొత్తం 720 మంది సభ్యులు రిజిస్ట్రేషన్ల ద్వారా వైద్యసేవలు వినియోగించుకొని అలాగే మందులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రేగడి ప్రసాద్ కుమార్ ఉచిత వైద్య శిబిరానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి పరీక్షలు చేయించుకోవడం శుభసూచికమన్నారు.ఇదే స్ఫూర్తితో మున్ముందు మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైదేహి హాస్పిటల్ డాక్టర్ అండ్ టీంరాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్, జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, రాయల జగదీష్,సుంకర రామచంద్ర,సీనియర్ సిటిజన్ వైస్ ప్రెసిడెంట్ ముని గోపాలకృష్ణ,ధనలక్ష్మి, వై.ఎస్.మునిరత్నం, సౌజన్య,లక్ష్మి,గుల్నాజ్, నాగదుర్గ,నిహారిక,నళిని,ఉమ,నాగరాణి,దివ్య శ్రీ,హుమెర అంజుము, పసుపులేటి వం ్రప్రసాద్, నానబాల లోకేష్,కిరణ్ కుమార్,నాగ భూషణం,రామచంద్ర,చంద్రకళ,భాను,అయేషా,వరలక్ష్మి,శాజు,నోషిన్ భాను, షాబ్రిన్,ఉమెన్స్ డిగ్రీ స్టూడెం ట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసపత్రం అందుకున్న హెడ్ హెడ్ కానిస్టేబుల్ యండి జమాలుల్లా ఖాన్



**రాజంపేట మేజర్‌న్యూస్:** పట్టణం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నహెడ్‌కానిస్టేబుల్ యం. డి. జమాలుల్లా ఖాన్ కు ఘనతంత్ర దినోత్సవ సందర్భంగా సబ్ కలెక్టర్ ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు ఈ సందర్భంగా యం. డి. జమాలుల్లా ఖాన్‌మాట్లాడుతూ నేను చేసిన సేవలను గుర్తించి జిల్లా సబ్ కలెక్టర్ ఎస్పి చేతుల మీదగా ప్రశంసపత్రం తీసుకోవడంచాలా ఆనందంగా ఉందన్నారు అలాగే తోటి పోలీస్ సిబ్బంది ప్రశంసపత్రం అందుకోవడం పై హర్షం వ్యక్తం చేశారు.

## దేశ రాజ్యాంగాన్ని ప్రజలంతా గౌరవించాలి

– యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పీటీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు.10వ తరగతి చదువుతున్న వారిలో అత్యుత్తమ మార్కులు సాదించబోయే విద్యార్థులకు ప్రోత్సహించేవిధంగా మొదటి బహుమతికి 1000,రెండవ,మూడవ బహుమతులకు 500 ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా తగాది రాజశేఖర్ భారత రాజ్యాంగం ఎంతో ఉన్నతమైందని,రాజ్యాంగం పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలోస్కూల్‌కమిటీచైర్మన్‌నరసింహులు,ఎం.లక్ష్మి ప్రధానోపాధ్యాయులు ఎ.అపర్ణాదేవి ఉపాధ్యాయులు ఎం.విజయ్ కుమార్,పి.రాధ, వెంకటరమణ,అశోక్ రెడ్డి మరియు యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు తగాది రాజశేఖర్,రెడ్డిబాషా,శ్రీనివాసులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నాం

తాహశీల్దార్ వెంకటేశ్వర్లు



రాజుపాళెం,మేజర్‌న్యూస్ : ఎందరో త్యాగమూర్తుల త్యాగాలఫలితంగా భారతదేశ స్వాతంత్రం సిద్ధించి అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నామని రాజుపాళెం మండల తాహశీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల తాహశీల్దార్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించారు ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించుకొని సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు మండల పరిషత్తు కార్యాలయంఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎంపీడీవో వెంకటరమణ రెడ్డి ఉప ఎంపీపీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి రాజుపాళెం పోలీస్ స్టేషన్ ఎదుట జాతీయ జెండాను ఎస్ ఐ వెంకటరమణ ఆవిష్కరించారు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామ సచివాలయాల్లో సర్పంచులు గ్రామ పంచాయతి కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

## ప్రజాసేవకు సరైన వేదిక మానవతా సంస్థ



పులివెందుల, మేజర్‌న్యూస్ : దేశ గణతంత్ర దినోత్సవ మరియు మానవత నెలవారి సమావేశ సందర్భంగా ఆదివారం పులివెందుల పెన్షనర్స్ అసోసియేషన్ భవనమునందు సమావేశం ఏర్పాటు చేయడమైనది. సభ అధ్యక్షులుగా మానవత సెక్రటరీ గంగిరెడ్డి ముఖ్య అతిథులుగా, వై రమణారెడ్డి ఫిజియోథెరపిస్ట్ రిటైర్డ్ ఆర్మీ , పులివెందుల పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏవి గోపాల్ రెడ్డి హాజరయ్యారు. ప్రార్థన గీతము జేవి రామ రెడ్డి రిటైర్డ్ టి.ఓ టెలికంగారు ఆలపించారు.. ముఖ్య అతిథి వై రమణారెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవకు సరైన వేదిక మానవతా సంస్థ అంటూ మానవతా సేవలను కొనియాడుతూ సంస్థకు పది వేల రూపాయలు విరాళము ప్రకటించారు. సమావేశంలో మానవతా చైర్మన్ డి వి కొండా రెడ్డి మానవతా కుటుంబ సభ్యులు రాఘవ రెడ్డి కే రామసుబ్బారెడ్డి టి కృష్ణమూర్తి ప్రసంగించారు. సమావేశానికి హాజరైన సభ్యులకు ఏవీ గోపాల్ రెడ్డి పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అల్పాహారంను అందజేయడం జరిగింది. సమావేశంలో వక్తలు గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ జాతీయ గీతాలాపనతో సమావేశం ముగించడం జరిగింది.

## డాక్టర్ ఎస్‌వి ప్రసాద్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : కీ:శే డా" ఎస్‌వి ప్రసాద్ 77 వ జయంతి సందర్భంగా కుమారుడు ఎస్వీ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ ఎస్ కళ్యాణ చక్రవర్తి పోరుమామిళ్ల పట్టణంలోని మదర్ థెరిసా అనాధ శరణాలయం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డాక్టర్ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ చదువుల యొక్క ప్రాముఖ్యత, అలాగే ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మదర్ తెరిసా ఫౌండేషన్ ఫౌండర్ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ ప్రసాద్ వైద్యవృత్తిలో పోరుమామిళ్ల చుట్టుపక్కల మండలాల ప్రజలకు ఎనలేని సేవలు చేశారని, అలాగే మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా సేవలు అందించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీచర్ ప్రసాద్, వార్డు మెంబర్ సురేష్, శ్రీధర్, బండి వెంకటసుబ్బయ్య, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## ఆహార విజ్ఞాన శాస్త్ర - సాంకేతిక కళాశాలలో " 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు"




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో " 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు" ఆదివారం అనగా జనవరి 26 న ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ కళాశాల ప్రధాన భవనం ఎదురు జాతియ జెండా ఎగురవేశారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ మాట్లాడుతూ గడిచిన 75 ఏళ్ల చరిత్రలో భారత దేశం సాధించిన పురోగతి, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను సవివరంగా వివరించారు. స్వాతంత్ర్య సమరయోధులు సాధించి పెట్టిన ఈ స్వాతంత్రం మనమందరం చట్టాలను గౌరవించి, ప్రభుత్వాల మార్గదర్శకాలు పాటించినప్పుడే దేశం మరింత పురోగతి సాధిస్తుంది అని తెలిపారు. కళాశాలలో విద్యార్థులు బాగా చదువుకొని, నైపుణ్యాభివృద్ధి సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని పేర్కొన్నారు. గడిచిన సంవత్సర కాలంలో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలం పురోగతి మరియు కళాశాల విద్యార్థులు సాధించిన ర్యాంకులు, ఉద్యోగాలు, విజయాలు, కళాశాలకు నూతనంగా సమకూరిన ప్రయోగశాలల యంత్రాలు గురించి తెలియ చేసి, మరికొద్ది రోజుల్లో ప్రతిష్టాత్మక ఆహార ప్రాసెసింగ్ కంపెనీల్లో ట్రైనింగ్ కు వెళ్ళబోతున్న నాల్గొవ సంవత్సర విద్యార్థులుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ద్వితీయ సంవత్సర విద్యార్థినిలు పాడిన దేశ భక్తి పాట అందరిని ఆకట్టుకుంది. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి పలువురు విద్యార్థులు కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, అధ్యాపకులు అరుణ, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్. జయమ్మ, డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్. జాకిర్ బాషా, కె. సుబ్బారెడ్డి, పీ.డి డాక్టర్ రాజశేఖర్, లైబ్రరీ సిబ్బంది సుధారాణి, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది : డివైఫ్ఐ



జమ్మలమడుగు మేజర్ న్యూస్: ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అవలభిస్తున్న విధానాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వున్నాయని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ప్రస్తుత తరుణంలో వుందని జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు.76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని డివైఫ్ఐ ఆధ్వర్యంలో జమ్మలమడుగులో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం భారత రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చి మనుస్మృతి సిద్ధాంతాన్ని తెచ్చేవిధంగా కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని అన్నారు.ఇప్పటికే అనేక రూపాలలో రాజ్యాంగంలో మార్పులు చేసిందని అన్నారు.సాక్ష్యాత్తు పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ ను సైతం కేంద్రమంత్రి అమిత షా కించపరికే విధంగా మాటలే నిదర్శనం అన్నారు.భారత రాజ్యాంగం వాక్ స్వాతంత్ర్యం ప్రతి పౌరుడికి కల్పించిందని కానీ నేడు పాలకులు హక్కుల కోసం గలమెట్టిటే వాక్ స్వాతంత్ర్యాన్ని హరిస్తున్నారు అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటు శక్తులు అయిన అదానీ,అంబాణీలకు దోచిపెడుతున్నదని అన్నారు. బ్యాంకింగ్,రైల్వే,విమానయానం, ఎల్.ఐ.సి,బీఎస్ఎన్ఎల్,విశాఖ ఉక్కు అన్నింటినీ ప్రైవేటు పరం చేయాలని చూస్తున్నాదని అన్నారు.చట్టాలను సైతం కేంద్రం ఇష్టానుసారంగా మార్చేస్తున్నదని అన్నారు.నేటికీ దళితులు, మైనారిటీలు దాడులకు గురి అవుతూనే ఉన్నారన్నారు.భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి బాధ్యత అన్నారు.కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు ప్రసాద్,సాయి,కృష్ణా రెడ్డి, రవి,సురేంద్ర రెడ్డి, వినయ్, యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్,సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## పాల్ రెడ్డి మెమోరియల్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : 76 వ గణతంత్ర దినోత్సవం పురస్కరిం చుకొని పాల్ రెడ్డి మెమోరియల్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణమ్మ అధ్యక్షతన గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ముఖ్య అతిథిలుగా హాజరైన అశ్వర్ధ జూవెలర్స్ అధినేత నారా యణ, లక్ష్మి శ్రీనివాస జూవెలర్స్ రామ్ మోహన్, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజులు జాతీయ పతాకం ఆవిష్కరణ చేసి జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అశ్వర్ధ జూవెలర్స్ అధినేత నారా యణ అందజేసిన విద్యా సామాగ్రిని అశ్వర్ధ జూవెలర్స్ అధినేత నారా యణ, లక్ష్మి శ్రీనివాస జూవెలర్స్ రామ్ మోహన్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షు లు రాజుల చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయ బృందం, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు రక్త గ్రూప్, రక్తహీనత పరీక్షలు



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలం ఇప్పట్ల సమీపంలోని లీలావతి వృద్ధాశ్రమం లో 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి వినాయక క్లీనికల్ ల్యాబ్, మథర్ థెరిస్సా క్లీనికల్ ల్యాబ్ ల సహకారంతో లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు ల్యాబ్ టెక్నీషియన్‌లు రాఘవరెడ్డి, మహమ్మద్ రఫీ లు రక్త గ్రూప్ నిర్ధారణ మరియు రక్తహీనత పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు రసూల్, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్‌ఆర్ సీపీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల లోని స్థానిక భాకరాపురం లోని జగన్ సార్ క్యాంపు కార్యాలయం లోఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 76వ గంతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ,ఈ కార్యక్రమంలో ముందుగా మునిసిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి జెండా వందనం స్వీకరించారు, కార్యక్రమం లో నాయకులు భారత రాజ్యాంగం మరియు స్వతంత్ర ఉద్యమ నాయకుల గురించి కొనియాడారు, తదనంతరం కార్యకర్తలకు నాయకులకు శుభాకాంక్షలు తెలియచేసి స్వీట్లు పంపిణీ చేసారు, కార్యక్రమం లో వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## లక్కిరెడ్డిపల్లి తెదేపా కార్యాలయంలో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**లక్కిరెడ్డిపల్లి,మేజర్‌న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మధున మోహన్ 76వ గణతంత్ర దినోత్సవ ఆవిష్కరించి లక్కిరెడ్డిపల్లి మండల ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ స్వతంత్ర అనంతరం మన భారత రాజ్యాంగం మనం గణతంత్ర దినోత్సవంగా 1950 జనవరి 26 నుండి మనం జరుపుకుంటున్నామని దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు సైతం పణం గా పెట్టి పోరాడిన మహనీయులందరినీ ఈ పర్వదినం రోజున స్మరించ ుకోవడం మనందరికీ బాధ్యతని తెలిపారు. ప్రధానంగా భారత రాజ్యాంగ స్ఫూర్తిని పొందాల్సిన అవసరం ప్రతి భారతీయ పౌరుడికి ఉందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అంజాద్ ఖాన్ రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీ నాయక్ మరియు కావాలి ఆంజ నేయులు, దేవేందర్ రెడ్డి, సిద్దక వెంకట్రామిరెడ్డి రవిశంకర్ , ఆర్కే హేమంత్,నస్రుద్దీన్, శంకర్, కాంట్రాక్టర్ వెంకటరామరాజు, డీలర్ అన్వర్, సయ్యద్ ముక్తార అహ్మద్, పెద్ద రెడ్డయ్య వీరబల్లి గంగయ్య సుంకం వెంకటరమణ మక్బుద్ మల్లికార్జున, తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు,మండిపల్లె అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన తహసీల్దార్



**లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి తహసీల్దార్ కార్యాలయంలో 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను తహసిల్దార్ శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఎంపీడీవో రెడ్డన్న తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చేందుకు జాతియ నాయకులు ఎన్నో ఉద్యమాలతో అకుంట దీక్షతో ఎన్నో త్యాగాలు చేశారని వారి త్యాగఫలమే మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. డిప్యూటీ తహసిల్దార్ హరి ప్రసాద్, రెవెన్యూ మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు కార్యాలయాలలో జెండా ఎగరవేశారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు ఉద్యోగులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లి సిఐ కొండారెడ్డికి ప్రశంసా పత్రం



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** 76వ రిపబ్లిక్ గణతంత్ర దినోత్సవంలో భాగంగా లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌లో సిఐ గా విధులు నిర్వహిస్తున్న కే కొండారెడ్డి కి ఆదివారం రాయచోటి నగరంలోని పోలీస్ గ్రౌండ్ మైదానంలో గణతంత్ర దినోత్సవంలో భాగంగా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. లక్కిరెడ్డిపల్లి సర్కిల్ పరిధిలోని శాంతి భద్రత తో పాటు కేసులు పరిష్కారంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేసినందుకు గాను లక్కిరెడ్డిపల్లి సర్కిల్ సీఐ కొండారెడ్డి అభినందిస్తూ ఎస్పీ ,కలెక్టర్ ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా లక్కిరెడ్డిపల్లి జర్నలిస్ట్ సభ్యులు హృదయ పూర్వక శుభాభినందనలు తెలియ జేస్తూ మరెన్నో ఇలాంటి ప్రశంసా పత్రాలు అందుకోవాలని కోరుతున్నారు.

## స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

– కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని కొనసాగిద్దా మని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పిలుపునిచ్చారు.ఆదివారం గ్రామసచివాలయం నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు.ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల పోరాటాల ఫలితంగా 1947,ఆగష్ట్ 15న భారత దేశానికి స్వాతంత్రం లభించిందని,అనంతరం రాజ్యాంగ నిర్మాణానికి కొంత సమయం తీసుకుని జనవరి 26,1950లో సంపూర్ణ స్వాతంత్రం లభించిం దని తెలిపారు.భారతదేశ స్వాతంత్ర ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలన్నారు. స్వాతంత్ర సమరయోధుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయా లని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పసుపులేటి శశి కుమార్, వార్డు మెంబర్లు నాగరాజు,గొంగడి కృష్ణమూర్తి,బివైఎస్ పునీత్, పంచాయతీ కార్యదర్శి షబానా,సచివాలయం అడ్మిన్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## 10టీవీ విలేకరిని బెదిరించిన సుబ్రహ్మణ్యం నాయుడుపై కేసు...!



A.P.P.M Orders: 470, 500

FIRST INFORMATION REPORT
(Under Section. 173 BNSS)

1. District...Annamayya... P.S...Pullampet... Year ...2025... F.I.R.No...08... Date...25.01.2025.
2. Act: ........BNS.......Section: .......351(2) BNS......
3. (a) Occurrence of offence: ..........Saturday ........Date..... 04.01.2025....Time....08.30 PM..........
(b) Information received at P.S.... Friday ......Date......17.01.2025....Time.... 08.30 PM............
(C) General Diary Reference: Entry No.....Vol. I...... Date...... Date...25.01.2025.... Time.... 06.00 PM.
4. Type of Information.............................Written.......................................
5. Place of Occurrence: (a) Direction and Distance from P.S......East 6 KM......
(a) Address: Dondlopalli Village , Pullampet Mandal, Annamayya District.
(b) In case, outside the limits of this Police Station, then Name of the Police Station..............................................................
6. Complainant/Informant:
(a) Name : Kuraku Srenuvasulu
(b) Father's/Husband's Name: Venkataiah
(c) Date of Birth: 40 Yrs
(d) Nationality: Indian
(e) Occupation: 10 TV Reporter
(f) Address: Dondlopalli Village, Pullampet Mandal, Annamayya Dist.
7. Details of Known/suspected/unknown accused with full particular:
Subramanyam Naidu @ Mani of Ramakkapalli Village, Pullampet Mandal, Annamayya Dist
8. Reasons for delay in reporting by complainant / Informant......
Permission taken from Hon'ble JFCM court, Nandalur for Non cognigible offence
9. Particulars of properties stolen / involved (Attach separate sheet, if necessary) ... NIL
10. Total Value of Properties Stolen/ Involved: Nil
11. Inquest Report/ U.D case No. if any: Nil
12. First Information contents (Attach separate sheet, if required) ..........................................

This is a case of Criminal Intimidation alleged that occurred on 04-1-2025 at 8:30 PM. Wherein the accused/Subramanyam Naidu @ Mani, Ramakkapalli Village, Pullampet Mandal.make a phone call with his mobile number 8008011675 to the complaint Kooraku Srinivasulu, age 40 years, son of venkataiah, occupation: 10tv news reporter, resident of Dondlopalli village, Pulampet Mandal. He received call from mobile number 9966602767 and gave a warning to the complaint. This was occurred due to paper news article about Electrical AE. Hence the complaint today i.e on 17-01-2025 about 8:30 PM. came to the Pullampet PS and gave a written report for necessary action. since the content of the complaint attract under section 351(2) BNS which is non cognigible in nature, I request the Hon'ble Court may please be permission to register a case to proceed further in this matter and investigate the case as per law. Today i.e on 25.01.2025 I received Court permission. Basing on the Court permission registered the case.

13. Action taken since the above information reveals commission of offence u/s as mentioned
(1) Registered the case and took up the investigation or...............................................
(2) Directed (Name of IO) ...............Rank......................No..............................................
(3) Refused to Investigation due to................................ or................................................
(4) Transferred to PS............... District..................... in point of jurisdiction
FIR read over to the Complainant/Informant, admitted to be correctly recorded and a Copy Given to the complainant/ Informant free of cost.
R.O.A.C

Signature of Officer in-Charge Police Station
Name: -J.Mohan Kumar Goud
Rank: - Sub- Inspector-143
Pullampet PS

14. Signature/ Thumb Impression. Of complainant / informant

15. Date and time of Dispatch to the court: 25.01.2025

**పుల్లంపేట మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పుల్లంపేట విద్యుత్ శాఖ ఏ ఈ పై వార్త రాసిన రాజంపేట 10టీవీ విలేకరి కూరాకు శ్రీనివాసులు ను జనవరి 4వ తేదీ రామక్కపల్లె కు చెందిన సుబ్రహ్మణ్యం నాయుడు అలియాస్ (మణి) ఫోన్లో బెదిరించాడు. ఈ విషయంపై అప్పటి రాజంపేట డిఎస్పి సుధాకర్ కు పాత్రికేయలతో కలిసి 10టీవీ విలేకరి శ్రీనివాసులు ఫిర్యాదు చేశాడు. డీఎస్పీ సుధాకర్ రోజులు గడిచినా స్పందించకపోవడంతో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ను కలిసి ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పం దించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ పాత్రికేయులను బెదిరిస్తే ఉపేక్షించేది లేదని కచ్చితంగా కేసు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. దీంతో పుల్లంపేట ఎస్సై మోహన్ కుమార్ గౌడ్ ఫిర్యాదు తీసుకుని కోర్టు ఆదేశాలతో సుబ్రహ్మణ్యం నాయుడు అలియాస్ (మణి)పై 351 (బిఎన్ఎస్‌యాక్ట్ ) కేసు నమోదు చేశారు.

# పోరుమామిళ్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ యనమల సుధాకర్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఎంతోమంది మహానుభావులు కీలకపాత్ర వహించారని, అటువంటి వారిని స్మరించుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామసుబ్బారావు, లేత్ మిషన్ షరీఫ్, వార్డ్ నెంబర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మండల అభివృద్ధి కార్యాలయంలో**

పోరుమామిళ్లలోని మండల అభివృద్ధి కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు సీఎం బాషా, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్‌లు మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటిష్ వారి నుండి విముక్తి పొందుటకు ఎంతో మంది మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారెడ్డి పంచాయతీ సెక్రెటరీ రాజీవ్ రెడ్డి ఎంపీటీసీలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వివేకానంద హై స్కూల్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శ్రీ వివేకానంద హై స్కూల్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా సింహాద్రిపురం, కొండాపురం మండల ఎం.ఈ.ఓ.ఎం-1.శ్రీ ఎం.ఓబులేసు హాజరై, పతాక ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు మరియు పాఠశాలలో నిర్వహించిన క్రీడాపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కె. ఖాదరవలి, డైరెక్టర్ కె.ఎం .జాఫర్ సాహెబ్ మరియు హెడ్ మిస్టర్ ఎస్. షేహనాజ్ బేగం మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ఆలయ సిబ్బంది




చక్రాయపేట మేజర్ న్యూస్ :ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం లో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యం లో ఈ వేడుకలు నిర్వహించారు. భారతదేశ రాజ్యాంగం చాలా గొప్పదని మన దేశ సర్వ సత్తాక గణతంత్ర దేశంగా ఆవిర్భవించిందని ఆలయ ఈవో అన్నారు 75 సంవత్సరాలుగా రాజ్యాంగం మన దేశానికి సమగ్రంగా మార్గ నిర్దేశం చేస్తుందని అన్నారు మన దేశ స్వాతంత్రం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తితో ప్రతి ఒక్క పౌరుడు భారతదేశ అభ్యున్నతి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యమంలో గండి ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామి ,గోపాలస్వామి రఘు స్వామి, మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



తొండూరు మేజర్‌న్యూస్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరు యందు డాక్టర్ ఆరిపుల్లా ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. డాక్టరు సిబ్బందితో కలిసి జండా వందనం చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగము వలన మనం సాధించుకున్న స్వాత్యంత్రం ,స్వేచ్ఛ దేశ పురోగతికి,అభివృద్ధికి దోహద పడాలన్నారు. మన ప్రధాన మంత్రి, మన ముఖ్యమంత్రి స్వప్నం 2047 వ సంవత్సరం నాటికి ప్రపంచములో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని అలాగే ఆరోగ్య రంగం లో అందరికీ ఆరోగ్యం అందించి మాతా, శిశు మరణాలను తగ్గించాలని , సంక్రమణ , సంక్రమణ. వ్యాధుల లను తగ్గించి తద్వారా వచ్చే మరణాలను తగ్గించాలని,జీవన శైలి మార్పు, ఆహారంలో మార్పు లను అవలంబించాలని సమాజ ఆరోగ్యమే మన లక్ష్యంగా అందరం కలిసి ఐక్యంగా పనిచేద్దామని తెలిపారు. సందర్భంగా ఏర్పాటు చేసిన పోటీల యందు రంగోలి ద్వారా సేవ్ గర్ల్ చైల్డ్, క్షయ ముక్తిభారత్,అవయవదానం ప్రాధాన్యత,తల్లిపాల ప్రాధాన్యత పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసారు, ఈ కార్యక్రమం లో డాక్టర్ రేష్మా,కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజ యు, హెల్త్ ఎడ్యుకేటర్ మలయ్య,హెల్త్ సూపర్వైజర్ శశికళ మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ : శిల్పారామం, పులివెందులలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కోలా ప్రసాద్ వారి సహకారంతో డ్యాన్స్ మాస్టర్ రాజా, శ్రీ రాజా కళా నిలయం ఆధ్వర్యంలో వారి చిన్నారులు దేశభక్తి గీతాలు నృత్యా లతో ప్రేక్షకులను ఎంతగానో అక్కట్టుకున్నారు. ముఖ్యంగా చిన్నారు లు మా తెలుగు తల్లికి మల్లెపూదండ,మేమే ఇండియన్స్ మేమే ఇండి యన్స, దేశం మనదే తేజం మనదే..ఎగురుతున్న జెండా మనదే దేశ భక్తి గీతాలుకు వేసిన నృత్యం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, పరిపాలన అధికారి సుధాకర్, పాల్గొన్నారు.

# స్టాఫ్ నర్సుకు ఉత్తమ ప్రశంశ పత్రం



కడప, మేజర్‌న్యూస్ : కడప జిల్లాలోని కాజీపేట మండలంలోని ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్‌గా మెరుగైన వైద్య సేవలందించిన అబ్బరాజు సుప్రజకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని పొందారు. ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో 76 వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వైద్య శాఖల్లో ప్రతిభ కనపరిచిన ఉద్యోగులు, అధికారులకు జిల్లా వైద్య అధికారి డాక్టర్ కె. నాగరాజు ప్రశంశ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సుప్రజ మాట్లాడుతూ ఈ ప్రశంశ పత్రము నా బాధ్యతలను మరింత పెంచిందని నేను అందించిన సేవలను గుర్తించి ప్రశంశ పత్రం అందజేసిన జిల్లా వైద్య అధికారి డాక్టర్ కె. నాగరాజుకు,పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్లు కు కృతజ్ఞతలు తెలిపారు.తాను అధికారుల ఆదేశాలను అనుసరించి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

# చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



కడప, మేజర్‌న్యూస్ : తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త పేరు పోగు వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5వ తేదీన నిర్వహించు చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ ఎంఆర్పి ఎస్ రాష్ట్ర నాయకులు మునయ్య, జిల్లా అధ్యక్షుడు శివ ఆదివారం తెలిపారు. నగరంలోని ఎన్జీవో ఆవరణము నందు చలో విజయవాడ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం ఉమ్మడి రాష్ట్రాల మాదిగ సంఘాలు జరగబోవు జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తప్పేట హరిబాబు, కార్యదర్శులు మిద్దె వెంకటరమణ, జిల్లా కార్యదర్శి నారాయణ, జిల్లా అధికార ప్రతినిధి గండి పోగు శ్రీనివాసులు, వివిన్ పల్లి మండల అధ్యక్షుడు మస్తానయ్య, రామయ్య, చంద్ర, చెన్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయత మన శక్తి - జాతీయకరణ మనస్ఫూర్తి

**ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.కె. రవికుమార్**



కడప సిటీ, మేజర్‌న్యూస్ : జాతీయత శక్తిగా, జాతీయకరణ స్ఫూర్తిగా మనం దేశ ప్రజలకు, పాలసీదారులకు సేవలందించాలని లిసీనియర్ డివిజనల్ మేనేజర్ జి.కె.రవికుమార్ పిలుపునిచ్చారు.లి స్థానిక డివిజనల్ కార్యాలయం వద్ద రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 75 ఏళ్ల రిపబ్లిక్ వేడుకలు భారతీయుల్లో తాము సాధించిన విజయాల నుండి కొత్త శక్తిని పుంజుకొని ముందుకు సాగే సాగే సందర్భమని అన్నారు. అలాగే జాతీయకరణ స్ఫూర్తితో ఎల్ఐసి మరిన్ని విజయాలు సాధించేందుకు మనం రిపబ్లిక్ డే రోజున దీక్షాబద్ధులం కావాలని అన్నారు. అనంతరం సమాజసేవకుడు, హిందీ భాషా ప్రచారకుడు, అనేక ప్రతిష్టాత్మక పురస్కారాల గ్రహీత కే.ఎస్ ఫర్వతుల్లా మాస్టారుకు ఆయన శాలువాతో, మెమెంటోతో ఘనంగా సన్మానం చేశారు. గణతంత్ర వేడుకల్లో లిమార్కెటింగ్ మేనేజర్ శ్యాంసుందర్రావు, మేనేజర్లు సత్య ప్రసాద్, సత్య శ్రీనివాస్, సంఘాల నేతలు చంద్రపాల్, రఘునాథరెడ్డి, సుదీకర్, గురునాథ చారి, కస్తూరి, ఏఎల్ఎన్ ప్రసాద్‌లి తదితరులు మాట్లాడారు.